SESHENDRA'S POETRY

MORNING STAR OF 21ST CENTURY

[illegible]

శేషేంద్రజాలం
(పరిశీలనాత్మక విమర్శ)

A CRITICAL ASSESSMENT

A. SOMA SUNDER
ఆవంత్స సోమసుందర్

శేషజ్యోత్స్న

(కవిత)

గుంటూరు శేషేంద్రశర్మ

ఇది ఉర్దూ హిందీ ఇంగ్లీషు భాషల్లోకి తర్జుమా చేయబడి
ప్రకటితమయింది.

ప్రథమ ముద్రణ :
1972

వీటిని ప్రకటించిన ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రికవారికి, ఆకాశవాణివారికి నా కృతజ్ఞత.

హక్కులు రచయితవి:

దొరుకుచోట్లు :

1. సి. యల్. యస్. బుక్ షాపు
   నాంపల్లి స్టేషన్ రోడ్డు, హైదరాబాదు.
2 ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్
   8287 రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాదు.

ముఖచిత్రం:

శ్రీ శీలా వీర్రాజు

ప్రచురణ.

ఇండియన్ లెంగ్వేజెస్ ఫోరం
జ్ఞాన్ బాగ్ ప్యాలెస్, గోషామహల్,
హైదరాబాదు.

ముద్రణ:

[illegible] హైదరాబాదు.

సూచిక

నేనూ - నానెమలి లేక నెమలి - నానేనూ

(నా అక్షరాలలో నా అంతర్యానం A Dialogue Across Time)

ఆ ఊంట్లో ఒక తోట — ఆ తోటలో ఒక నెమలి — ఆ నెమలిలో ఒక — నాదు నా గుండెలో ఒక ఊల్లు — ఆ ఊంట్లో ఒక తోట — ఆ తోటలో ఒక నెమలి — ఆ నెమలిలో ఒక ఏదో. ....చెప్పాగా — నేనెక్కడుంటే అక్కడికి వస్తుంది ఆ నెమలి నేను వ్రాసుకుంటూనో, చదువుకుంటూనో దాన్ని గుర్తించక పోతే, [illegible] తన ముక్కుతో లాగుతుంది, నా కాలి వేళ్ళని సున్నితంగా పొడుస్తుంది, నేను తలయెత్తి చూసేసరికి మెడసాచి మొరపెత్తి ఆ చిన్ని కళ్ళతో నా వైపు చూస్తూ ఉంటుంది పసిపిల్లవాడు తల్లి దగ్గర చేసినట్టు తినటానికి పెట్టమని గోల చేస్తుంది - క్కొక్కో అంటూ, ఆ పెట్టినవి [illegible] నేల మీద వేస్తే తినదు, క్కొక్కో అంటూ వెనక్కి, ముందుకి అడుగులు వేస్తూ ఉంటుంది, చేత్తో పెడితే సంతోషంగా తింటుంది [illegible] తర్వాత—నేను వ్రాసుకుంటూ ఉంటే అక్కడే ఉంటుంది, [illegible] తిరుగుతూ, అప్పుడప్పుడూ క్కొక్కో అంటూ నేనిక్కడే ఉన్నానని జ్ఞాపకం చేస్తూ

[illegible] రాగానే ఎక్కడ్నుంచో వస్తుంది నా దగ్గరకు ఆ [illegible] రంగుల పింఛం, మేఘ [illegible] ఇంద్ర ధనుస్సు [illegible] హాసం మాట్లాడలేదు తనే భావన చెప్పలేదు, ఒక సముద్రం తనలో [illegible] ఉంచుకుని [illegible] విశాలమై [illegible] ఆ [illegible] రూపం, సృష్టికర్తకు ఎంత [illegible] తన వైభవాన్ని

ఒక రోజు నేను తప్పిపోయాను నా గదిలో అందరూ ఏడుస్తున్నారు [illegible] నెమలి [illegible] వస్తూ ఉంది. [illegible] [illegible] నాలుగు [illegible] [illegible] వస్తూ [illegible] ఎంత ప్రేమతోను [illegible] గదిలోకి ఏదో తనని లాగుతూ [illegible] నా వైపు

వస్తూఉంది. ఏది లాగుతూ ఉందో నాకు తెలుసు; (చాలా మందికి తెలీదు. అదే ఈ లోకపు దురదృష్టం) మృత్యు భయం దాన్ని నివారించలేక పోయింది; నేను చచ్చిపోయాను; కానీ ఈ విచిత్రం మాత్రం చూస్తున్నాను చాలామంది నా దేహం మీద పడి ఏడుస్తున్నారు.

తటాల్న గయ్ దె మొపాసా కథ "ప్రేమ" నా మనస్సులో మెరుపు తీగెలా మెరిసింది. ఆ కథలో వేటగాడు ఒక పక్షుల జంటలో ఆడపక్షిని తుపాకితో కాల్చివేస్తాడు అది నేల మీద పడుతుంది స్నేహితుడితో అంటాడు," చూడు, తుపాకిగురి చూస్తూ కూడా రెండో పక్షి తప్పకుండా తుపాకి పరిధిలోకి వస్తుంది. (ఇలాంటి జంటలో ఒకదాన్ని కొడితే రెంటినీ కొట్టినట్టే)". అలాగే ఆకాశంలో వలయాలు చుడుతూ హృదయ విదారకంగా రోదన చేస్తూ నేలమీద రక్త ప్రవాహంలోపడి ఉన్న ఆడపక్షి వైపు వస్తూఉంది ఆ రెండోది భయం అన్నమాట మరచిపోయి తుపాకి పరిధిలోకి వచ్చింది. రాగానే-వేటగాడు వేటగాడే గదా – తుపాకి పేల్చాడు. మగపక్షి ఆకాశం నించి రాలి పడిపోయింది నేలమీద ఆడపక్షి ప్రక్కన.

వెంటనే నాకు వినిపించింది, కఠోరంగా నవిస్తున్న ఒక పురాతన గొంతుక; నాకు తెలుసు అది వాల్మీకి ఆ గొంతు మొపాసా వేటగాణ్ని తిడుతూఉంది. వాల్మీకి ఒక వృద్ధుడు, జుట్టు వేసుకొని ఉన్నాడు, తల మీద ఒక దారటోపీ ఉంది; ముఖంలో నిశిత బాధా రేఖలు అలముకొని ఉన్నాయి ప్రక్కన స్నేహితుడి చేతిలో తుపాకి పొగలు కక్కుతూఉంది. నేను నా చావుసంగతి మరచిపోయి దిగ్భ్రాంతుడ్నయ్యాను. ఈ గొంతే మునుపు ఒక వేటగాణ్ని తిట్టింది. ఇప్పుడు మరొకణ్ని తిడుతూంది. ఈ గొంతు ఎప్పుడూ ఇలా తిడుతూనే ఉంటుందా అన్ని కాలాల వేటగాళ్ళనీ, మానవతకు గాయాలు చేసే వాళ్ళనీ, ద్వేషాన్ని, స్వార్థాన్ని రక్తాక్షరాల్లో రాసే వాళ్ళనీ ... కాలపు రస్తాలో, చాటుగా జరిగే బందిపోటు దొంగలనుంచి మానవతను రక్షించడానికి అహరహమూ పహారా కాచే పోలీసా ఏమిటి ఈ గొంతు! విశ్వంలో మహనీయత శబ్దంగా మారుతుంది ఆ శబ్దం శాశ్వతంగా [illegible]ంటూ పరిభ్రమిస్తూ ఉంటుంది, యుగం నించి యుగానికీ, దేశం [illegible]నికీ, అణునించి-అణువుకూ, అనంతంగా నిరంతరంగా,

ఒకనాడు 21వ శతాబ్దం సాయంకాలం నేనూ, ఆల్బర్ట్ కేమ్యూ ఒక ఫార్కులో స్విమ్మింగ్ పూల్లో ఈదుతున్నాము. ఆ రక్తంలో తడిసిన మేము ఒక్కసారే ఉదయించిన రెండు అరుణబింబాల్లా ఉన్నాము నేనన్నాను, "కేమ్యూ! హింసాద్వేషాలనుంచి ఏ మహాకావ్యమూ ఉద్భవించదన్నావు. మరి మన ఈదుతున్న ఈ రక్తపూర మేమిటి? మనిషిమీద ప్రేమలేకనే గదా ఈ రక్తం ప్రవహించింది? ఈ రక్తం పారకపోతే అదిగో ఆ పసిపిల్లలు అలా ఆ పువ్వుల్లో ఆడుకుంటూ ఉండేవాళ్ళుకారు, ఉదయాస్తమయాలు అందరికీ ఇన్ని రంగులూ హంగులూ వెలార్చేవికావు" కేమ్యూ మాట్లాడే లోపుగానే, గట్టు మీద పూచిన కుసుమలత ప్రక్కన కూర్చుని ఉన్న కాఫ్కా అన్నాడు, "ఈ రక్తప్రవాహం కావాలి కానీ అందులో కొందరు పడవలు వేసుకొని ప్రయాణాలు చేస్తున్నారు కీర్తిశిఖరాలకు. వాళ్ళ లక్ష్యం కీర్తిశిఖరాలే గానీ ఈ రక్తం ఎవరిదో ఎవరి కోసం పారిందో వారి క్షేమం కాదు. వాళ్ళు తమ రక్తం ఒక్కబొట్టు కూడా కార్చరు పరాయివాళ్ళ రక్తం పారితే పాటలు రాస్తాం అంటారు."

భవభూతితో కలిసి ప్లేటో ఏదో చిత్రం పరిశీలిస్తున్నాడు. "ఇది కాయ్ లెండులో గీచిన హనుమంతుడి చిత్రం" అన్నాడు భవభూతి. "ఇది కాలాంబుధి ఈది వచ్చే మానవతా సందేశం" అన్నాడు ప్లేటో. ఇంతలో కాఫ్కా అన్నమాటలువిని, "ఫ్రాంజ్, ఈ పడవ ప్రయాణాల పైరేట్లు ఎప్పుడూ ఉన్నారు మా గురువుగారి చేత హాలాహలం మ్రింగించిన వాళ్ళు వీరే, ఆయన చచ్చిం తర్వాత ఆయన మతానికి గురువులై కూర్చుండి వీరే. చిత్తశుద్ధిలేనివాళ్ళు ఎప్పుడు లేరు? వాళ్ళల్లోవాడే గతసంవత్సరం సిస్టీన్ చాపెల్‌లో ఉన్న పియేటా మాతృవిగ్రహం ముక్కు-చెవులూ విరగ్గొట్టాడు. హాలాహలంలాగే ముందు మా గురువుగారు అన్న మాటలు ఇప్పటికీ ప్రతిధ్వనిస్తున్నాయి.

"ఓ న్యాయాధికారులారా! మీరు సంతోషంగా ఉండండి...... నేను వెళ్ళిపోవలసిన కాలం ఆసన్నమయినట్లు నాకు స్పష్టంగా తెలుస్తూ ఉంది. ఇక నేను మరణించవలసే ఉంది; ఈ బాధనించి విముక్తుణ్ణవుతాను... నామీద నేరారోపణ చేసినవాళ్ళమీదగానీ, నాకు శిక్షవిధించిన వాళ్ళమీదగానీ

నాకు ఏమాత్రమూ కోపంలేదు. పాపం! వాళ్ళు నాకు ఏ అపకారమూ చెయ్యలేదు, ఉపకారం చేద్దామన్న తలపు లేకపోవచ్చు. దానికి వాళ్ళని సున్నితంగా మందలిస్తాను.

కానీ వాళ్ళని నాకొక్క ఉపకారం చెయ్యమని కోరుతున్నాను. నా కొడుకులు పెద్దవాళ్ళయిన తరువాత వాళ్ళనుకూడా ఇలాగే శిక్షించమంటాను; నేను మిమ్మల్ని వేధించినట్లే, మీరు వాళ్ళని వేధించండి. వాళ్ళు సంస్కారానికంటే సంపదకు విలువయిస్తే, వాళ్ళు ఏదీకాకపోయినా ఏదో అయినట్లు నటిస్తే; అప్పుడు వాళ్ళని విమర్శించండి నేను మిమ్మల్ని విమర్శించినట్లు, వాళ్ళ అవసరమైన విలువల్ని వాళ్ళ మిథ్యాస్వాభిమానాన్ని ఖండించండి. మీరు నిజంగా ఈపనిచేస్తే మీ చేతులతో నాకూ, నాపిల్లలకూ న్యాయబిక్ష పెట్టినవాళ్ళవుతారు" "మా గురువుగారు తాగింది హాలాహలం కాదు, చిత్తశుద్ధికి నిక్షేపం." తదేకధ్యానంగా వింటున్న ఇక్బాల్ అన్నాడు.

"కాలానికి ముందుగా పుట్టి కాలానికి బలి
అయిపోయాడు, ఎన్నో అసంఖ్యాక నక్షత్రాలు
రాలిపోయిన తర్వాతనే లోకానికి ఒక
అరుణోదయం కలుగుతుంది.

500 ఏళ్ళ తర్వాత ఆయనే క్రీస్తనే పేరుతో పుట్టాడు. క్రీస్తుగా పుట్టడానికి 100 ఏళ్ళముందు మహాకవి వర్జిల్ మనస్సులో మెరుపుతీగెలా మెరిశాడు ఆ మహాకవి తన (IV) ఇకొలోగ్స్‌లో "ఆ దివ్యజ్ఞాన గీతంలో చరమఘట్టం ఇప్పుడు వస్తుంది, మహాకాలం 'పెండ్యులం' మళ్ళీ మొదలవుతుంది ఆ కన్య మళ్ళీ తిరిగివస్తుంది...; ఇప్పుడు ఒక క్రొత్తజాతి సువర్లోకంనించి భువర్లోకానికి అవతరిస్తుంది. ఓ నిర్మలదేవతా, లూసినా! ఈ క్రొత్తగాపుట్టిన శిశువుమీద నీ కరుణామయ మందహాసాలు చిలకరించు. ఈ శిశువు కాలంలో ఇనుపజాతి అంతరిస్తుంది, సువర్ణజాతి ఉదయిస్తుంది, ప్రపంచమంతటా వ్యాపిస్తుంది. ." అని గానంచేశాడు. కనుకనే ఆయన్ను 'ఈనాడు క్రీస్తుకు పూర్వమే పుట్టిన క్రిశ్చియన్' అంటారు

ఇకనాడు టెలివిజన్‌లో మిత్రదయార్ద్ర ముఖం — ఆయన తన 'ఆత్మ' మంత్రం 'జీవనం' బోధిస్తున్నాడు.

"మైకేల్ రాబర్ట్స్, ఇంకా ఇతర దేవదూతలూ, ఓవెన్, స్పెంసర్... వీరెవరికీ కార్లయిల్‌కున్న ధైర్యంలో నీతిలో పదోభాగం లేదు. ఆ వంటకుల్లా కాక నేను శ్రామికవర్గంలోవాణ్ని; శ్రామికులకోసం కృషి చేస్తున్నానని గొప్పలుచెప్పుకునే వాళ్ళలో ఒకడ్ని కాదు, శ్రామికుడ్నే..."

నేనన్నాను, "బాబూ బాలా చక్కగా చెప్పావు బాగుంది. ఒక చిన్న సంఘటన చెప్తాను — మొన్న "19వ శతాబ్దపు ఫ్రెంచి కవిత" అనేది వాడో పుస్తకం పత్రికల అంచనాలకోసం అగ్నిహోత్రావధానులింది. ఎవరితో చెప్పటంగానా పట్టుకుపోయాడే దొంగవెధవ అని గొణుక్కుంటూ చూశాను. కాని ఒక వాడు అది తసపిందిబగది, ఒక [illegible] (కు) కవి పదాలనిచ్చాడు."

"ఎవరతంటి నాకు. మీ తెలుగువాడేనా ఏమిటి?" అన్నాడు ఫూర్ కేదయార్కర్—

రాత్రి పడగ్గదిలో కల, తెల్లార్ల(ర్) — అంతరంగంలో మళ్ళీరెండు ప్రశ్నల తెరమీద దృశ్యాలు. [illegible] కోక్తో, నేను చూస్తున్న సల్లాపం [illegible] [illegible] "పృథ్వీపై వర్షాల్లో వర్షాలు [illegible] ప్రత్యక్షమైన [illegible] [illegible] [illegible] [illegible] [illegible] వేగం [illegible] [illegible] [illegible] కాని [illegible] వేగం మన అనిపిస్తూ [illegible] అనుమానించకూడా లేదు" అన్నాడ కోక్తో. [illegible] ఉన్న విజాలో అన్నాడు, "గల్లీమంద వాసన ప్రవేశంలో చాలా తక్కువ అనవసరపు ఉన్న వాడను, ఆ వాసనకు పోల్చతగింది సరక్కును వాసన గాని చేత ఒడలేవు వాసనగాని", కోక్తో "ఆ వాసన ఎంత ఇంద్రజాలం అల్లుతుందో చెప్పలేను. ఈగలు నాలుగుడక్కుల్నుంచి వచ్చి ముసురుకుంటాయి, వాటి తలల్లో స్వప్నాల మసురుకుంటాయి. అల్లాబు గోడల కంటుకుని మూర్ఛ పోతాయి. రాత్రి రాకకోసం నిరీక్షిస్తాయి."

నేనన్నాను, "సల్లిమందు మా ఇంతంవిండి మీరు తెచ్చుకున్నారు. కాని దాని మర్మం మీకు తెలిసినంతగా మాకు తెలీదు". కోక్తో అన్నాడు—"యువ ఏషియా దానిపోగ ఇవ్వడు బాగదుఎందుకేరనంటే వాళ్ళతాతయ్య బాగేదుక సత్యదయమారోక బాగుటుంది. ఎందుకంటే వాళ్ళతాతయ్య భోగేదుకోసత,

దురదృష్టం ఏమిటంటే యువపేషియా, యువయారోపును అనుకరిస్తూ ఉంది. కనక, నల్లమందు మా ద్వారానే మళ్ళీ తన జన్మస్థానం చేరుకుంటుంది."

ఇలా సంభాషణ సంచరిస్తోఉంటే వామనన్ను కర్పూర వలాగంలా గాలిలో కలిసిపోతూఉంది. ఇలా ఉందేమిటి అన్నాను

కోక్టో—"మేలుకోడానికి ప్రయత్నించకు దాని మృదులాంగుళుల ఉవలా లనకు లొంగు ఒక్కసారి కవి మేలుకున్నాడంటే వాడు వట్టి చవట — అంటే మేధావి అన్నమాట నే నెక్కడున్నాను అంటాడు మూర్ఛపోయి లేచుకున్న ఆడదానిలా మేలుకొనిఉన్న కవిరానే రాతలు చదవటం నిష్ప్రయోజనం."

నేనన్నాను "మరి కలల్లో తలమునిగిన కవిరాసే రాతలు ఎవరి కర్థమవుతాయి—"

"రాజకీయవాది అయితేతప్ప కవిఅయినవాడు, తన భావ అర్థమయిన పాఠకుల సంఖ్యమీదనే ఆధారపడాలి తనభావ గొంతుక పోల్చుకోగల్గే వాళ్ళు తనభావ అంతరాత్మను పసిగట్టగలిగినవాళ్ళు తన పాఠకులు ; ఎక్కువమంది కోసం అతిండటం కవిలక్షణం కాదు" అన్నాడు కోక్టో.

ఇలియట్ అందుకుని "నేను నీతో ఏకీభవిస్తాను. రాజకీయ సంబధం కవిత్వానికి తక్షణం గుర్తింపు తీసుకురాగలదు కానీ రేపుకూడా ఆ కవిత్వం చదవబడిందంటే ఆ రాజకీయ సంబంధం ఉందనికాదు , లేకపోయినా చదవ బడేదే, అది నిజంగా కవిత్వమయితే. ఎంచేతనంటే రాజకీయ పదార్థంకూడా మానవీకరింపబడి కవితగా మార్పుబడకపోతే అది చదివి మరిచిపోవడానికి మాత్రమే అర్థమవుతుంది" అన్నాడు

"కరే ఇలియట్ నీవు జడియట్ అవుతేగానీ కవిత్వం చెప్పలేవు. నల్లమందు పొగతాగితే నీవు నీలో ఉండవు నీ భావాలపుట్లో నీకలు దాచుకో. తుపానికి చెవి ఒడ్డించు – ఆకచూడు – భూకంపాలు, విప్లవాలు, కర్మాగారాలు పేలిపోవడం, సైన్యాలు సైన్యాలే పారిపోవడం, మహాప్రవాహాలు ముందుకు దూకడం—ఎన్నోచిత్రాలు నీ శరీరాంతర్గత సీమల్లో నక్షత్రాలు త్రొక్కిరిసిన రాత్రిలో నీకెవి దర్శిస్తుంది

అప్పటికే నాలో కాలమూ దూరమూ అంతర్ధానమయ్యాయి. శబ్దాలు సముద్రాలా వాటి సంగీతం విజృంభిస్తున్నాయి. ఆ 'అవ్యక్త మానసిక సముద్ర తరంగాల్లో తన "మహ్మా పిహ్మా" పద్యాలపట్టుకుని పోట్లో సెరూరా ఉదయాం కాదు. "ఉదయాంతు తమ్ముగా నాతో మరోసారి ఉచ్చరించు" అని కేకవేశాడు మరొకసారి కెరటాలమీద పాదముద్రవ చేస్తూ "నీవు ఇక్కడ పాతిపెట్టిన ఆ వానినసం తీసుకోసి పిల్ల, దశితలీపూ రాత్రైను ఈ భూమినుండి లాగి వేసుకోసి" అని ఆరోపించాడు

నల్లమంచు పొగ గదినిండా కమ్ముకుంది. గోడలమీద బల్లులు, ఈగలు దోమలు కలలలల్లో తేలిపోతున్నాయి. పసుపుపచ్చ రంగులు మసురుతుంటు న్నాయి. గౌరవర్ణ జాతుల కంఠాలు వినిపిస్తున్నాయి. ఇషిడబాటురుటోకు, తన లోతైన బుపాస్ గొంతుతో గానంచేస్తున్నాడు "నేనొక దుఃఖాజాజుడ్ని. నేను బలహీనుడ్ని కానీ నాచేతిలో ఒక అద్వితీయమైన భయంకర ఖడ్గముంది. నేను యుద్ధం చేయకపోతే దాన్ని నేను సహించలేను కానీ నేను ఉండలేక పోతున్నాను. అంటే ఇక మరణమే నాకు శరణమన్నమాట. కానీ నాకు చావంటే భయమలోక. నాకు బావతం ఇష్టంలేదు మరి బ్రతకడం ఎలా?"

ఏ కవిత్వం మానవతకు రూపాంతరమో, చిత్తశుద్ధికి, నీతికి, ధైర్యానికి మారుపేరో, ఏ కవిత ఇద్దరు పరస్పర అజ్ఞాతవ్యక్తుల్ని విలీనంచేసి సృష్టి అనంతతను ఆవిష్కరిస్తుందో, ఏ కవిత సర్వమానవజాతినీ ఒక్క తరితి మూసలో వేసి మానవజాహారణ్యంగా మలిచివేస్తుందో, ఏ కవితచేత మనిషి, తోటిమనిషి బాధ దాచి దగ్గిరవుతాడో, ఏ కవితచేత మనిషి అన్యాయంమీద దౌర్జన్యంమీద తన ఆవేశావేశాల్ని రూపిస్తాడో, ఏ కవితవల్ల మనిషిన్యాయాన్ని నిరోధించే శక్తుల్ని తన పవిత్ర కర్కశ కరతలాలతో బలిచేస్తాడో, గాయపడ్డ మానవతకి రక్తంతో తర్పణంచేస్తాడో, ఆ యుగయుగాల శిక్షాప్రతిభం మానవుడు సాధించిన రక్తకణాల్లో విశ్వ తనంచేసుకున్న సంపదను కాలితో తన్నేవాళ్ళు కవిత్వం చెప్పుతున్న తరోజాల్లో, దాన్ని సెంటిమెంట్ అని ఈసడించుకునేవాళ్ళు కవిత్వంలో బొకదలు నిర్మిస్తున్న తరోజాల్లో, మానవ రక్తాన్ని, స్వేదాన్ని సుకటాలు చేసుకుని వస్త్రాలమీద అలంకరించుకుంటున్న తరోజాల్లో, మోసమూ, దౌర్జన్యమూ, ద్వేషమూ, అసూయ, అజ్ఞానమూ, కవిత్వం,

చేదుతో గండరావ్యాధిలా వ్యాపిస్తున్న ఈరోజుల్లో, కవిత్వం పేరుచెప్పి కాయలమ్ము కుంటున్న వెధవంటి గంధపెండేరాలు తొడుగుతున్న ఈరోజుల్లో, ఆ గండ పెండేరాలు తయారుచేసే ఋత్విక్కుడుదొరువు వంటివాడిలా, వాటి వ్యాపారంతోనం తెరిచిన దుకాణాలా ముమ్మరంగా ఉన్న ఈ పాడు రోజుల్లో —

ఆకాశాల తగిలే శిఖరాలు, వినువీథి వాయువులు విహరించే ఆకాశాలు, పూలభాషలు మాట్లాడే సుమాయర వాయువులు, శిగాతుంపమీద, బ్వణించే రంగులు ఉమిసే పుష్పాలు, మానవతతో గోడాడాలాడే రంగులు, కాంతి కమనీయత మనిషిమనస్సుని సహజంగా వంటపెట్టాలని ఆశోర్రించే ..ంపత — ఇప్పట్ని ఎవరిమనమలో వెన్నెల తిరువాళ్ళ చేసుకుంటున్నారో, వాళ్ళ తిగ్గుపోతుంటే మేం. నేను తప్పిపోవడం పెంచిడిపోయింది తప్పిపోతే ఈ ఏపుల శోభిపా చూస్తూ ఉండవచ్చు—నాకెందుకాగాలి; నా కవితని పూలూ పక్షులూ గానం చేస్తున్నాయి, గాలులూ ఆకాశాలూ దూరతీరాలు మోసుకుపోతున్నాయి, వర్ణాలూ అరణ్యాలూ ప్రతిధ్వనిస్తున్నాయి, నదులూ సముద్రాలూ ఘోషిస్తు న్నాయి, సంధ్యలు ప్రతిఫలిస్తున్నాయి, ధ్వనులు జనులు [illegible] మేళవిస్తున్నారు. కనక కాగితానికీ కలానికీ గుడ్‌బై—

తప్పిపోయినవాటికి, ప్రాతికితున్న కాగితాలు కవిసిలనివికూడా కనిపిస్తాయి. శబ్దాలు కనిపిస్తాయి—శబ్దాలు కనిపిస్తాయి—వినిపించే సంగీతాలు కనిపిస్తాయి—కనిపించే రంగులు వినిపిస్తాయి—కళ్ళువని చెవులు, చెవులవని కళ్ళు కాళ్ళవని చేతులు, చేతులవని కాళ్ళు ఇలా శరీరంలో ఒకటొనిపని మరొకటి చేస్తే దాన్ని పారాంశం బ్రతుకులో తెలుసుకోవచ్చు, బ్రతుకు సారాంశం దాన్తో అంతా బాగా తెలుసుకోవచ్చు ఇదీ ఇప్పుడు వేసుకునిపిస్తున్న ఆయోమయానుభూతిప్రాయ అవస్థ

ఫ్రాంకోక్తో ఈ అవస్థనే పల్లమందు ధూమపానంలో సిద్ధింపజేసుకోవాలను కున్నారు, ఆయన అంటాడు "అందుకుగుక్కిలి పీలిస్తే చాలు, మనసులో కావం తలెత్తిందుకొంటుంది. ఒక పల్లది కళాకారుడిలా ప్రానస్వరూపం ధరించి, పైపైయూలసిరాలా ఉత్కృష్టభావాంధలు రేపుతూ దేహంలోని సిరోపరలాలంతటా మందమందంగా వ్యాపిస్తుంది." "పల్లమందు అమూర్తమయిన వస్తువులకు మూర్తినిస్తుంది. ఊహను పదార్థంగామార్చి పరిమాణం సంతరిస్తుంది." "మనకు

కనిపించనివాటికి మనం కనిపించేలా చేస్తుంది. మనల్ని భూతాలనుకొని మనకు కనిపించకుండా తిరిగే భూతాలకు భయంకలిగిస్తుంది. ఆ కొంగ పీల్చిన తర్వాత దేహం ఆలోచిస్తుంది (మెదడుకాదు) దేహం కలలుకంటుంది, స్వప్నాల మవుతుంది, కలలావుతుంది, ఎగురుతుంది; ఎగిరిపోయి తనవితానే ఆకాశం నిండి పక్షిలా చూసుకుంటుంది."

ఏప్రిల్ మాసం వచ్చింది. తోటలో పలాశవృక్షాల ఎర్రగా విరగబూచింది. (Forest flame) అప్పుడేవచ్చిన శ్రీశ్రీ ఉత్తరం చదువుకున్నాను. నరహరి కాఫీతెచ్చాడు. నాతో ప్రక్కనే ఏదో చదువుకుంటున్న రేంటోకూ, ఇచ్చాడు. నేను కొంచెం చప్పరించి "ఏమిటి నరహరి పాలు పోశావా" అన్నాను.

"అవునండీ, 10 గంటల్లోపుగా హైదరాబాదులో గేదెలుపాలుగా ఇదరి లేవు" అన్నాడు నవ్వుతూ.

రేంటో నవ్వి "శ్రీశ్రీ ఏం రాశారు."

ఒకలైను (వినిపించాను) - "మీ కవితలో మీరొక ఎరుగనవేది కోసం వెతుకులాడుతున్న అన్వేషిగా కనిపిస్తారు నాకు..."

"మీ శ్రీశ్రీగారికి ఆల్కెమీ తెలుసా ఏమిటి" అన్నాడు రేంటో

"ఏమో"

"నేను బెల్జియం, స్కాండినేవియా, ఇటలీ, స్విట్జర్లాండ్, ఇండోనేసియా ఇలా దేశదేశాలు తిరిగాను, మీరు స్వర్ణవిద్య అనే ఆల్కెమీకోసం."

"తెలుగు పద్యాల్లోలా మీ పద్యాల్లోకూడా అందుకేనేమో కొన్ని శబ్దాలు, భావాలు అర్థంకావు." అన్నాను. రేంటో చిరునవ్వు నవ్వి "ఏ పద్యం గురించి అంటున్నారు." ఎస్ఫాస్పోనా మీ మనస్సులో ఉంది?" అన్నాడు "కాను మరి "రింబో ది వోయెల్స్"" కూడా అలాగే అర్థంకాకుండా ఉన్నాయి" అన్నాను. "అది తంత్రాలకు సంబంధించిన వ్యవహారం; ప్రతిరంగుకూ ఒక శబ్దముంటుంది. ప్రతిశబ్దానికి ఒక నిర్దిష్టమైన రంగుంటుంది" "నిజంగా!". "కాను నాకలా కని పిస్తాయి, వినిపిస్తాయి" అన్నాడు. రేంటో గంభీరంగా. నేను కాఫీ తాగుతున్న వాణ్ని నిలువునా నిర్విణ్ణుణ్ణయి పోయాను. ఒక నిముషం ఆగుతుంది.

వేమన్నను కలుద్దామా అన్నాను. రేంజో "నిజంగా నాకు చాలా యిష్టం"
అన్నాడు "ఎక్కడ ఆయన ఆశ్రమం" "ఎక్కడని చెప్పేది. అదొక విచిత్ర
మైన మనస్సు అన్ని చెట్లు, అన్ని అడవులు, అన్ని తోటలు అన్నీ ఆయన ఆశ్ర
మాలే ""మరిఎక్కడికని వెళ్ళాలి మనం.' "ఏమో-అలా విహరిస్తూండటమే మీరు
సిద్ధమయితే ఈ సాహసయాత్ర సాగిద్దాం " సరేఅని ఇద్దరం కాఫీలు ముగించాం.
ప్రవేశించాం విశాల విశ్వంలోకి, తోటల్నీ, అడవులూ, కొలనులూ, నదులూ, నగ
రాలూ గడుస్తూ నడుస్తూ వెళ్ళగా వెళ్ళగా ఒకచోట్ల ఒకవీధిలో ఒక చెట్టుకింద
ఒకకాలుచాపి, ఒకకాలు ముడిచి, ముడిచిన కాలిమీద గడ్డం పెట్టి, దృష్టి నేల
మీద నిలిపి, కూర్చొనివున్న ఒకాయన అల్లంతదూరాన కనిపించారు. రేంజోకు
చెప్పారు, ఆయనే వేమన అని. సమీపించాం - గోచీతప్ప ఏమీలేదు ఒంటి
మీద. మేము దగ్గర ఉన్నా ఆయన ఎలా కూర్చొనున్నారో అలాగే ఉన్నారు.
కదలలేదు, మెదలలేదు, మావంక చూడలేదు. ఒక చిరునవ్వు మాత్రం ఆ
వంగిన మొహంలో కనిపించి పోయింది. ఏదో చిన్న కర్రపుల్లతో నేలమీద
రాస్తున్నారు. రేంజో అన్నాడు "మీకు పరుసవేది సిద్ధించిందా?"-వేమన అలాగే
ఉన్నారు. మాట్లాడలేదు. రాస్తూవున్న పుల్ల అవతల పారేసి నేలమీదరాసిన
దానిమీద చెంబెడు నీళ్ళిలా పోశారు. అంతా అలాగే పూర్వంలా కూర్చున్నారు.
ఆ నేలమీదరాసింది చదివాము. 'హరజ్ఞవర్గాం హరిణం సువర్ణ రజత ప్రమాణం'
అంటూ వ్రాసిన అక్షరాలు కనిపించాయి. "మనం అడగబోయేటి ముందే
వ్రాశారు. ఎలాగ్రహించారు మన మనస్సులోఉన్నది." అని రేంజో ఆశ్చ
ర్యంగా అడిగాడు. "నీ తోటి భూతభవిష్యత్వర్తమానాల్లో ఉంటుంది.
ఏదివ్యాదు ఊహించి ఉన్నదే ఊహించా ననుకోవడం అజ్ఞానం. ఊహ అమూ
ర్తము అమూర్తవస్తువు కొందరికే కనిపిస్తుంది." అన్నారు నేను నాకా దివ్య
యాలేమిటో తెలియకుండానే. అంతే మరొక రిపర్ నా శరీరాన్ని
ఉపయోగించుకుని నా వాణితో మాట్లాడుతున్నట్లు. మేము వెనక్కి తిరిగి
వచ్చేశాం.- "నాకు స్వర్గంలాడు భావంగింది, స్వర్గంకంటే విలువైన
కర్తి, పువ్వుల వాసనలు, పక్షుల పాటలు వినగలగాలి. సంధ్యాకాశంతో
సంభాషించాలి, నీలాకాశంక్రింద తుకతుకలాడే సముద్రపుగుండె చూడాలి,
కాళ్ళను గుండెలనిండి చూసుకుపోయే మానవజాతిన్ని త్రికాలాల్లో దర్శిం
చాలి, కళ్ళల చూడాలి. రంగులు వినాలి. దేశ కాలాతీతమైన అనంతాన్ని

భ్రూమధ్యరేఖలో ధరించాలి. అంటే ద్రష్ట కావాలి'' అన్నాను. - ''అప్పుడు నేనూ దాని కోసమే అన్వేషిస్తున్నాను : మళ్ళీ వెతదామా''... ''ఇప్పుడెక్క-డుంటాడో... దొరుకుతాడో దొరకడో''—

సూర్యుడు ఉదయించాడు, కొండకోనలతో పల్లెల్ని జగత్తులమీద విసిరివేస్తున్నాడు. మళ్ళీ తోట—వనజ్యోత్స్న—బాపి—రేంబో—ఇవాళ కోకేష్ అంతర్హితులై ఉన్నారు రూపులుమాత్రం విరగబూచిన వనజ్యోత్స్నల పూల మీద పరుగులిడుతున్నాయి ''ఏమిటీ మౌనముద్ర'', అన్నాడు రేంబో. అంతే— కోకేష్ ఏదో ఒక గ్రీక్ ఆరెకిల్‌లా మాట్లాడ సాగాడు ''కవి అన్న వాడు ద్రష్టకావాలి ఎలాఅవుతాడు. అన్నిపాపాలూ చెయ్యాలి, అన్నివిషాలూ త్రాగాలి, ఇంద్రియాలను అస్తవ్యస్తం చెయ్యాలి; ఎంతో మనోబలం కావాలి, తనమీద తానే ఇంతహింస విధించుకోవాలంటే, అప్పుడు వాడొక ఘోరమైన నేరస్థుడౌతాడు; కిరాతుడౌతాడు, ఋషి అవుతాడు. ఎందుకంటే వాడు అవ్యక్తాన్ని చేరాడు. సామాన్యమానవులు సుఖలాలసులై, ఉన్నచోటనే ఉండి పోగా వాడుమాత్రం బాధాగ్నుల్లోదూకి ఒక నూతన సువర్ణంగా బయటికి వస్తాడు. నాకు సువర్ణం దొరకటం కాదు, నేనే సువర్ణం కావాలి'' (రేంబో నవ్వా వహించాడు.)

వనజ్యోత్స్ననుంచి ఒక పువ్వు రాలింది దాంట్లోనుంచి దిగి బోయవాడు వచ్చాడు. మేము అభ్యుత్థానంచేసి ఆయన్ని కూర్చోబెట్టాము. ఆయన అన్నాడు. ''అలా పువ్వుమీద ఎక్కి వెడుతూ మీ సంభాషణ విని వచ్చాను విన్నారా : వాల్మీకి మొదట ఎన్నోపాపాలుచేశాడు, బాధలు అనుభవించాడు. కిరాతుడయ్యాడు, అవ్యక్తాన్ని వ్యక్తం చేసుకున్నాడు, అనుభవంతో ఒక అం దని బిందువు నందుకున్నాడు అక్కడ ఆయన ఋషికుడూ కిరాతుడ్నీ కలిపింటే వాడూ, వేటగాడూ వేటాడబడేవాడూ.

ఆక్రందితవ్య విపినే దయితాం విచిన్వన్
రామో న శక్త ధృతిమాన్ న హి లక్ష్మణోప్
కారుణ్యగద్గదమపి కథాం కథయన్ స్వయంవా
వల్మీకజన్మమునిరేవ కఠోర చేతాః

రేంబో అంతా చాలా ఆలోచనా పూరితుడయ్యాడు ''బోదెలేర్ మహాకవి ప్రతిభాద్రష్ట, రాజులకురాజు, నిజమైన దేవుడు,'' అన్నాడు, నేనన్నాను, ''రేంబో అనుమానం, ఆ భూర్యోదయం అదే సూర్యాస్తమయం అవుతుంది, మరోతీరానికి.

ఈ తీరాల్ని, ఈ సందర్భాలు అంగ్రధియాల అంగ్రదశాలం. ఈ అంగ్రదశాలం వల నుంచి తప్పించుకున్నవాడికి కాల్చికే కోడిలేర్, కోడిలేరే కాల్చికి ద్రష్ట ఒక్కడే, త్రికాలా బాధ్యుడు"

నేను తలూను; రేంబో ఘుంటమీద సాయంగా చేయివేసి ముందుకు నడుస్తున్నాను ఏకోఖారం నన్ను ముందుకువస్తూ ఉంది. నా లాల్చీ అంచు చెమటతో తడిసిపోయింది ఘుటంమీద కాలువా జారిపోయింది. అలా వెడుతూ ఉన్నాను వసతాలపైన రేంబోకు అర్థంకార అలాగే నిర్విణ్ణాడై విలబడిపోయాడు. వెనక గుంపులు గుంపులుగా వస్తున్నారు తపతూతి, రోబ్లో, లియొనార్డో, మైకలేంజెలో, బొదిలైర్, మల్లార్మే, కాళిదాసు, గాలిబుక్, కౌండ్, కార్ల్ శాంటాయానా, భానుడు, గాలిబ్, ఖకృ..., పోటా, పీర్, శ్రీనాథుడు, లోర్కా, అర్పల్, రొజే, రిల్కే, వర్లేన్, పికాసో, సోక్రటీస్, టి.ఎస్, కసుబాటా, కవఫీ, షెఫరీస్ ఎవరెవరో అలలు అలలుగా తలలు తలలుగా పరంపరలుగా రేఖలుగా కాంతులు మనసుకున్నట్లుగా గుంపులుగా గుంపులుగా వస్తున్నారు.

నేను మాయప్పి వసంతాలపైన వెళ్ళుతున్నాను, వెళ్ళుతున్నాను, వెళుతున్నాను. పిచగ్గాల నన్ను ఆగ్గగించలేరు; ఎదురుకోలే వెళ్ళిపోతాను. నన్ను తనలోకి తీసుకుంది నేను దేవు నవజాగ్రణదంగి వెను వస్తున్న గుంపులు ఆ లలల సరంపరిలు నా వెంటాలే వసంతాల్లోన్ని క్రమక్రమంగా నన్ను చుట్టి పుష్పలోకూ తీసనెు కోయారు మిగిలింగి ఎర్రగా విలగయాచిన వసంతాల – ఎక్కడలాగే ఏప్రిల్ నా కనుకు – మిలిలన్న పూలు గొంతులువిచ్చి కాకలికంఠాలతో పాడుతున్నాయి.

"రండి, మా గుహ్యానికి తోరణాలుకండి
మానవ జీవితాన్నాక మహోత్సవం చేయండి"
"వీటికెడు వసంతాలు అందరికీ విశ్వపెట్టమంటావు
నీకుమాత్రం ప్రేమించే రెండు పెదవులు చాలునంటావు"
"కొండి
రేవటి గులాబీల తోటల్లో
ఉషస్సునై కొండి.
ఉషస్సునై కొండి".

గుంటూరు శేషేంద్రశర్మ.

(పేజీలలో కథలు, రచయితలు, చిత్రకారులుచేసిన సంభాషణలు, కాని గ్రంథాల్లోవి.)

(శేషజ్యోత్స్న ఉర్దూ అనువాదాన్ని ఉర్దూ కవితా ప్రపంచానికి పరిచయం చేస్తూ ప్రఖ్యాత ఉర్దూ విమర్శకుడు, కవి, పూర్వం బ్లిట్జ్ ఉర్దూ విభాగానికి సంపాదకుడు, అయిన శ్రీ అఖ్తర్ హసన్ వ్రాసిన పరిచయ వాక్యాలు)

శేషేంద్ర శర్మగారు ఈనాటి ఆధునిక సాహిత్య ప్రపంచంలో అగ్రగణ్యులైన కవిగా, సమర్థులైన విమర్శకుడుగా, పండితుడుగా సుపరిచితులు. జ్ఞానపీఠ బహుమతి గ్రహీత శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు ఈ కవిని గురించి "ఈ కవియొక్క రచన పరమోత్తమజాతికి చెందియున్నది .. ఇట్టి రచన చేయగలవారీనాడు పట్టుమని పదిమందియైనను లేరు..." అన్నారు. తెలుగు కవితాలోకంలో నవయుగం నిర్మించినవారు, తన కీర్తి భారతదేశం దాటి ప్రపంచ సాహిత్యలోకాల్లో వ్యాపించినవారు మహా కవి శ్రీశ్రీ, శర్మగారి కవితని ప్రశంసించి మద్యం అనే కవితా ప్రపంచంలో మరెక్కడా కనిపించని ఆశ్చర్యకరమైన శబ్దచిత్రాలు ఆయన కవితలో కనిపిస్తాయని ప్రశంసించారు. సంస్కృతాంధ్రాల్లో సుప్రసిద్ధ కవులు శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు వీరి రచనలో "ఎక్కడ ఎట్టినా మనోహర ధీరగంభీరశైలి కనిపిస్తుంది రీతిని ఇంతగా సాధించినవారు అరుదు..." అని పేర్కొన్నారు.

శేషేంద్రశర్మ మేధావి, జ్ఞానశీలి, విద్వాంసుడు అయిన రచయిత కవితా శిల్పశాస్త్రంలోనూ, ప్రపంచ సాహిత్యాల్లోనూ, లలితకళల్లోనూ లోతుపాతులు తెలిసిన సుశిక్షితుడు, పరిణతుడు అనేక సంవత్సరాలనుండీ కవితలో సాహితిలో వివేచనలో చాలా కృషిచేసిన కలం ఆయనది. గద్య, పద్య రచన లెన్నో ప్రకటించారు. కొన్ని అందమైన అనువాదాలుకూడా చేశారు. కాళిదాసు మేఘదూతాన్ని ఇంగ్లీషులోకి, పర్షియన్ కవి ఫిర్దౌసీ రచించిన సొహరాబురుస్తుముల గాథను, ఫ్రెంచి మహాకవి చార్ల్స్ బోదిలేర్ కవితను, తెలుగులోకి తర్జుమా చేశారు ఇంగ్లీషు కవితలో శిఖరస్థాయినందుకున్న 'విఖ్యాత కవయిత్రి' ఏపీ పబ్లిక్ రాజకుమారి ఇందిరాధన్‌రాజ్‌గిర్, శర్మగారు రచించిన "బుల్ ఫోన్" కవితా సౌందర్యానికి ఇంగ్లీషు దుస్తులు సమకూర్చారు.

శేషేంద్రశర్మ గారికి అనేక భాషలు తెలుసు. ఇంగ్లీషులో వారికున్న నైపుణ్యం అప్పుడప్పుడు ఆ భాషలో వారుచేస్తున్న రచనలు, విదర్శిస్తాయి, (శేషజ్యోత్స్నలో కొన్ని ఇంగ్లీషు తర్జుమాలు వారే చేశారు.) గత కొద్ది సంవత్సరాల

రాల్లో ఉర్దూ భాషతోకూడా వారికి సన్నిహిత సంబంధ బాంధవ్యాలు ఏర్ప
డ్డాయి ఈనాడు వారు సులువుగా ఉర్దూ కవితా మాధుర్యం ఆస్వాదించగలరు
ఉర్దూ సాహిత్యం దాని పురోగతి తెలిసినవారు కాగు కానీ ఉర్దూలోకానికి వీరి
కవితతో ఎక్కువ పరిచయంలేదు

ఉర్దూ, తెలుగు సంబంధాలకథ చాలా పాతకథ కానీ ఈ రెండు
అందమైన భాషలమధ్య ఎంత సాన్నిహిత్యంఉన్నా కవితా సాహిత్యాల్లో పర
స్పర సాన్నిహిత్యం తక్కువగా ఉండడం ఆశ్చర్యకరం ఈనాడు ఈ నూతన
భారతీయ సాహిత్య సాంస్కృతిక సమ్మేళనా ప్రయాణం ప్రారంభం
కావటం శుభోదర్కమని నిస్సందేహంగా చెప్పవచ్చును పూర్వం జరిగిన
పొరపాటు ఇప్పటికైనా దిద్దుకోబడుతూ ఉన్నందుకు సంతోషం. ఈనాడు అన్ని
భారతీయభాషల్లోని విజ్ఞానులు జిజ్ఞాసువులూ వివిధ భాషల సంస్కృతుల
ఆధార సాంప్రదాయాలు పరస్పర విదితంకాకపోయినట్లయితే ఈ విశాల భార
తీయ చరిత్ర సంస్కృతులు ఎప్పటికీ సంకుచితంగా తృష్ణాపీడితంగా ఉండి
పోతాయనీ, అందుచేత చారిత్రిక సాంస్కృతిక అన్యోన్యత మన ఆధునిక
కర్తవ్యం అనీ అర్థంచేసుకొన్నారు. అందుచేతనే ఈనాడు దానికోసం అనేక
చర్యలు తీసుకొంటున్నారు.

ఈ ఐక్యతను సాధించడానికి చేసే చర్చా మర్యాదల గొలుసులో
నీలంకేవంత్ (శేషజ్యోత్స్న ఉర్దూ నామధేయం) అనే శేషేంద్రశర్మ కవితా
సంపుటి ఒక ప్రధానమైనలంకె. ఈ సంపుటిలో వారి 30 పద్యాలు ఇంగ్లీషు
ఉర్దూ, హిందీ అనువాదాల సమేతంగా సమర్పింపబడుతున్నాయి. వారి
భార్య ఇందిరా ధన్‌రాజ్‌గిర్‌గారు ఇంగ్లీషు అనువాదాన్ని, ఉర్దూ కవి
డా॥ గ్యాన్‌సిద్దికి ఉర్దూ అనువాదాన్ని సమర్థవంతంగా నిర్వహించారు
అనువాదమే కష్టము, అందులోను కవితను అనువాదం మరింతకష్టం, మరి
అందులో తన ముందున్న తెలుగు, ఇంగ్లీషు అంతస్సులు రెండిటికి ఏమా
త్రమూ తీసిపోకుండా అనువదించడం ఇంకా కష్టం; ఈ ప్రక్రియకు
అద్భుత భాషానైపుణ్యము, విశేషభావనా కౌశల్యము, అవసరం డా॥ సిద్దికీ
ఈ సుకుమార శిల్పాన్ని అతి నాజూకుగా నిర్వహించాడని చెప్పడానికి ఏ
సందేహమూలేదు.

నీలంకే వంతీ చదివితే వెంటనే వచ్చేభావం, ఇది సౌందర్యం, అభ్యుదయ, సత్యాలు మిళితమైన కవిత అని జీవితపు ఉత్తమ విలువలు శ్రీ శర్మగారి కవితా గగనరేఖకు విశాలతను సంతరించాయి వారి కవిత భూమ్యాకాశాల మధ్యఉన్న రోదసినంతా ఎంతగా తనలో ఆకలించుకుందంటే ప్రపంచ కవితా మధుసింధువు నంతా తనలో నింపుకున్న ఒక పాత్రికలా ఉంటుంది వారి ఊహలో సౌందర్యం, వారి మాటలో ఇంద్రజాలం మనమదిలో అందమూ ఆనందమూ నింపి అనుక్షణమూ తనవైపు ఆకర్షించు కుంటుంది వారి కవిత నీలంకే వంతీ చదువుతుంటే జీవితంలో కోణకోణాలకు, ఆశాపథాల్లో దూర దూరాలకు కాంతులు వెదజల్లినట్లు అనిపిస్తుంది.

శేషేంద్రశర్మ, సృజనాశిల్పంలో ప్రహితమైన మార్గాలు స్పష్టంగా తెలిసినవాడని తన కవితలో కనిపిస్తాడు, మరొకవైపు వర్తమానకాల చేలాంచలాన్ని విడిచిపెట్టడు శర్మగారి కవిత ఒక అందాలమేడ, ఒక అద్దాలమేడ; క్షణక్షణమూ పరిణామం పొందే వర్తమానరేఖలు రేపటి స్వప్నాలుగా రూపు లెత్తుతూ ప్రతిబింబాలు ప్రసరిస్తాయి. గత కాల సౌందర్య విలాసాలు కూడా గోచరిస్తాయి అందులో. తన మేధారశ్మి పుటాలు ఆయన కవితకి రంగురూపు లిస్తాయి. ఆయన సంపన్న మూఢ విశ్వాసాలమీద చేసే తిరుగుబాటులో ఉద యించే విప్లవ జ్వాలలు కవితలో ఉద్విగ్నతను ఉదగ్రతను పెంచుతాయి. జీవితంతో తగాదాలేదు, కానీ ఆయన జీవితాన్ని యథాతథంగా స్వీకరించడానికి కూడా సిద్ధంగాలేడు. ప్రతి పరిణత కవిలాగే ఆయన జీవితాన్ని వ్యాఖ్యానం చేస్తాడు; ఒక నూతన జీవన ప్రపంచానికి పీఠప్రస్థానం వహిస్తాడు.

ఆయనలో ద్యోతకమయ్యే అగాధ మానవ చరితా స్పృహా ఆయన సత్య ఉద్ఘోషలో చూపించే ప్రతిభ ఆయన కంఠానికి ఒక గాంభీర్యాన్ని ఆయన మాటకు ఒక తూకము ఇచ్చాయి ఆయన అన్వేషణకు ఆయన స్వశక్తి కరణకు అవధుల్లేవు. ఆయన కవితకు ఆయన అంతరాత్మే మూలం, గాలిబ్ అన్నట్లు "అది అంతరాత్మకు బయట అంతర ప్రపంచం": ఆయన గుండెమీద ఉన్న గులాబీ రక్తిమ సృష్టిలోని రంగులన్నీ లీనం చేసుకుంది ఆయన కవిత ప్రతి అణువులోను రహస్యంగా దాగి ఉన్న ఒక తొణుకు బెం

కిష్టుంధిన్యవ్రిక బిందువులోనూ గర్జించే ఒక సముద్రాన్ని గుర్తిస్తుంది, సృష్టిని తన సృష్టిలో ఒక భాగం చేసుకుని సుందర కవితా శిల్పమూర్తుల చిత్రిస్తుంది, శబ్దాలకు రంగులు పులిమి చిత్రాలు గీస్తుంది

"వో అంఖే...రండీ మహెక్ పాతా(హై..."

శర్మగారి కవితలోని అందమైన చూపులు మహోవ్రివంత భావనలుగా మారుతాయి, కవిత అంతటా వెల్లివిరుస్తాయి

"దయారే రోష్‌మే ఖంకోదేఖా ..గులాబోంకే మరాకర్ లాయీహో"

గతించే క్షణాల గులాబులు వాటి కోర్కెలు, కవి మనస్సులో, ఆకాశపు రేపటి కాలపు గాలివానల్ని ఏస్తాయి, తన అంతర్గత విఫల చేతనని మేల్కొలుపుతాయి

"హంగామే కక్...తిరామా హై.. "

ఈ తెలుగు లోకపు సౌందర్యోపాసకుడు ప్రణయ సౌందర్యాల రంగులు వెదజల్లినా, జీవన వేదనాగాయాల్ని అలంకరించినా కాలంలో 'జారిపోతున్న క్షణాల్ని' పట్టుకోలేయి విశ్లథమనస్కుడైనా, ఆయన కంఠాన్ని కవితాకళలకు వేదిక 'పెట్టదు, ఆయన స్వరం గాంభీర్యాన్ని' కోల్పోదు ఈ విశిష్ట లక్షణమే ఆయన కవితలో ఒక ప్రత్యేకతను' ఉత్పన్నం చేస్తుంది, ఒక ఇంద్రజాలాన్ని కలిగిస్తుంది.

శర్మగారి సూక్ష్మభావన ఎంతవేడిగా ఉంటుందో, భాషావ్యంజన అంత ఆకర్షణీయంగా ఉంటుంది, తన కవితా జ్వాలకు హిమబిందువులతో అల్లిన సొబగులు కప్పినట్టుగా ఉంటుంది.

ఆయన తలపుల 'ప్రియురాలితో ఆయనెలా కలిసి 'మనం'గానూ ప్రయాణిస్తారు, ఆయన 'కలలు మనకలలు,' ఆయన హృదయస్పందన మనహృదయ స్పందన, ఆయన రాత్రిల కోర్కెలు, మన రాత్రిల కోర్కెలు, ఆయన విఫల అశాంతి మన విఫలత అశాంతి; ఆయనకూ, మనకూ మధ్య దూరాలు మాసిపోతాయి; ఒక అద్వైతం ఆవిర్భవిస్తుంది. అనుభూతినీ దూరదూరంగా సన్నిహితభావంతో ప్రాప్తిత కలిగించి తనవాడ్ని చేసుకునేదే నిజమైన కవిత

శర్మగారు తనకవితలో ఆశలూ ఆదర్శాలు స్వప్నాలు కలిపిఅల్లిన వలు వలు వర్తమానం నించి అనంతం వరకు వ్యాపించిన కాలరేఖమీద ఆరవేస్తారు ఆ ఆద్యంతాల ఐక్యతలోనే వారి కవిత నిర్మాణం పొందుతుంది. ఈ కవి జీవించిన అనుభవాలు అందరి అనుభవాల రూపం ధరించి ఆయన సృష్టిలో లోకం ఊపిరి పీల్చడం మొదలిడుతుంది

శర్మగారి కవితా జిజ్ఞాస మానవ జీవితానికి ప్రగతి గీతం పాడుతుంది, ప్రతీక్షాన్ని విరియిస్తుంది, "నూతన తీరాలు" అనే పద్యంలో "అయే జావే బహార్...హం నాయే అదంకో ధూంఢరక్ సే. ఝూటే ఇన్సానోంకో నలీబ్ వర్ చడాదేగే" "మనిషి" అనే పద్యంలో "కిస్ నే దీక్ తే తుఫానో. ." అంటూ ఆయన కంఠం నినదించడం వింటాం ఆయన అత్యద్భుతమైన పద్యం "తరాల తరంగాల్లో" ఒక మచ్చిక అవని సత్యం కవితగా రూపొంది కేకవేస్తుంది— "నయా వనల్ జిస్కెలియే హంనే సిర్ఫ్ ఆఁసూ ఔర్ ఖూన్ . . సూరజ్ కాదరియా వొంకా తీంచ్ లాయెగీ.. "

శేషేంద్ర శర్మ కవితమానవతని వికసించే ఆవస తెరల్ని త్రెంచివేసి, "ఏసీపలు చేరిందంటే ఇన్సానియత్ కా సూరజ్ ఆపెహ్ కా జవానో పే... ముఅల్లక్ హై..." అంటుంది నీలంకే వంత్ చదివి ఊర్ధ్వలోకం నూతన కాంతిరేఖలు చూస్తుందని, సంతోషిస్తుందని నా విశ్వాసం

(శేషజ్యోత్స్న హిందీ అనువాదానికి ఔరంగాబాద్ కళాశాల హిందీశాఖాధ్యక్షుడు శ్రీ డా॥ తెలంగ్ ఉపోద్ఘాతము)

భావస్ఫూర్తి – అభివ్యక్తి

'శేష జ్యోత్స్న' శతాబ్దాల, వాదానువాదాల, కృతి – అనుకృతుల సమ్మేళనం ఇందులోని కవితలు ప్రధానంగా తెలుగులో వ్రాయబడ్డవి వాటిలో రసరమ్యంగా ప్రస్ఫుటించిన కవికంఠానికి ఇంగ్లీషు, ఉర్దూ, హిందీ భాషలు దిక్సూచులూ ముస్తాబులూ మాత్రమే 'శేష జ్యోత్స్న' వ్యక్తిగత అనుభూతుల, అనుభవాల సమృద్ధతతో నిబిడమై శీతలమై, శారదమైనది దీనిలోని భావస్ఫూర్తి నవీన కళారీతులతో సరయాడుతూ, ముగ్ధమోహనంగా, ఆకర్షణీయంగా ఉంది దీని సౌందర్య విధానం, దీని రంగుల సంకేతం చాక్షుషమైందే కాక, భాస్వరమైందికూడా. కవిశేషేంద్రుని మనోపరిధులు ఇక్కడ లిప్త-నిర్లిప్తమైన, సమ్మోహక-గంభీర రహస్యమయమైన జగత్తులో మునకలువేస్తున్న వ్యక్తిత్వం, అహంతనుండి బయలుపడి, పరిస్ఫుట మవుతుంది ఒకచోట కవి తన్మయత్వంలో మునిగిపోతాడు, మరొకచోట భగ్నమవుతున్న విశ్వాసాల కారణంగా తేలిపోతాడు.. కాని గరిమామయమైన వారి ప్రతిష్ఠ అడుగడుగునా జాగరూకమై ఉంటుంది కవి ఆశావాది వారి ప్రతి ఆలోకనా-బిందువూ ఒక్కొక్క కవితకు శీర్షిక అయిపోతుంది. ఆ శీర్షిక తన నూతన అర్థ గాంభీర్యంతో కొత్త సందర్భాలను శోధించుకుంటుంది ఈ దృక్కోణ వైశిష్ట్యం శేషేంద్రుని కవిత్వంలోని సౌందర్య భరితమైన మనఃకవిపోకడ. శబ్దాలలో తన అంతరిక సంగీతాన్ని కట్టి పడవేయడానికి కవికంఠం వ్యాకులత చెందుతుంది. ఆవేగజనితాలైన స్పందనలు అనేక దశలలో తమ భావదశను కట్టిపడవేయడానికి ఆతురత చెందుతాయి. శబ్దాల అర్థవత్త్వాన్ని ఇక్కడే గద్యవివర్తం త్రిప్పివేస్తుంది. ఆ శబ్దాలను మళ్ళీ తన ధరాతలంపైకి తీసుకొవస్తుంది కవికి గల ఈ విశిష్ట శైలి ఒక నూతన అభివ్యక్తివిధానం, గంభీర కళాదృష్టి యొక్క సృజనశీలత్వానికి తార్కాణం.

యుగ సందర్భాలతో, నూతన ప్రవృత్తులతో, నూతన ఆశయాలతో కవికి పరిపూర్ణంగా పరిచయముంది. ఆయన అభివ్యంజనకూడా అతి గరిమా

మయమైన శబ్దసమూహంతో కూడిఉంది షేక్ ముజీబుర్‌రహమాన్‌కు అంకితం చేయబడిన "సోనార్ బాంగ్లా" పట్ల కవి ఇలా అంటాడు

"ఐ, నా దాన్
సున్ లే జరా
................"

జీవితంలో సమయావకాశం ఉంది, ఆ అవకాశంలో అనేకానేక ఆశ యాలు ఉన్నాయి అవి కొత్త ధరాతలాలపై అభివ్యక్తి చెందుతూఉంటాయి. సుఖదుఃఖాల భావపరిధిలో ఆంతరికమైన సత్యం తనంతటతానే సమన్వితమై- పోతుంది ఈ అభివ్యక్తీకరణమే జీవనదృష్టికి గల దృశ్యవిధానం.

"చలో అయ్ జానే అర్‌జా
తూఫానీ బాధ్‌మేఁ జిస్న్ లగాయేఁ
.. . ."

జీవన 'క్షితిజం'లో మానవుడు, మానవీయ చైతన్యాన్ని దర్శింపచేసే అవలోకన బిందువు ఇది ఈ చైతన్యం గతిశీలమైందే కాకుండా ఆ యా సందర్భాలలో నియతమూ, యుగసీమితమూ అయినకూడా చమత్కార బంధు రము ఈ చమత్కారం జీవిత అంతర్మూల్యాలకు చెందినది. దీని రంగసం కేతాలు అతిస్పష్టంగాను, భాస్వరంగాను కనిపిస్తాయి ఈ చిత్రాలలో చిత్రి త్మక అభివ్యక్తి అతి రమణీయమైంది ఒక అభివ్యక్తిని తిలకించండి

"జైసే ఇన్సాన్
ఏక్ కినారే సే దూస్‌రే కినారే కే దర్మియాన్
...."

కొత్త సందర్భాల దృశ్యాలు స్థూలంగాను, సూక్ష్మంగాను రెండు రూపాల్లోకూడా చిత్రించబడ్డాయి

"ఇష్క్ అగర్ జీవన్‌కి సితార్ హై
తో అష్క్ ఏక్ వూల్ హై
...................."

భూతం వర్తమానంలోను, వర్తమానం భవిష్యత్తులోను రూపాయిత మవుతున్నది. వ్యక్తిచైతన్యం సాంఘిక చైతన్యాన్ని సవాలుచేస్తూ ఇలా అంటున్నది

"హమ్‌నే క్యా సర్‌మాయా ఖోదాహై
బజుజ్ అష్క్ ఓ ఖ్వాబ్ ఓ జంగ్
...."

పారిస్ నగరంలో డిమెలో విగ్రహాన్ని చూసి కవి ఆమె నేత్రాలను తన నేత్రాలతో ఏకీకృతం చేసుకొని, ఇలా అనుభూతి పొందుతాడు.

"వో ఆఁఖేఁ
నీల్‌గగన్ కే టూటేహుయే దో టుకడే
...."

ఏ సత్యాలతో కవికి అనుభూతిపరమైన సంబద్ధత కలిగిందో, వాటి సంస్కారాలు కూడా తరళీకృతాలయ్యాయి, వాటి అభివ్యక్తికూడా తరళం, తరళతరం అయింది

"దేఖో,
మైనే ఇస్ పాకీజా లమ్హేనే
...."

కర్పూరగౌరవర్ణ శోభితుడైన శేషేంద్రుని వ్యక్తిత్వమూ, అస్తిత్వమూ, అనంత నీలాకాశంలో ఎగిరిపోయే రెండు పక్షులవంటివి. అవి ఆ 'క్షణం'లో కేంద్రీకృతమయి, నీటిలో కమలంవలె వికసించగోరుతాయి, లేక మంచు ముత్యాలవలె చెదిరిపోతాయి, ఆశల హారతి సమయంలో, క్షణకాలం కర్పూరంలా వెలిగి సుగంధాన్ని వ్యాపింపజేయ గోరుతాయి ఈ పంక్తులు ఎంత అందంగా ఉన్నాయో, చూడండి

"ఇస్ సైనోఁకె కమల్ తుమ్‌పర్ ఖిలే
తో నీంద్ భఁవరా బన్‌కర్ ఉడ్‌గయా
...."

వేదనా సంభారంతో కరుణాభరితుడు సమితుడైనాడు, 'వేదనామేఘాలు సాంద్రం, ఘనీభూతం అయి, ఎటూ భగవద్భ్యాయో కదా! వర్షంకూడా ఆగిపోయింది! కవి హృదయపు పలుకులు ముత్యాలవలె ఇంతే చెప్పగలిగాయి.

"ముఝే ఉమ్మీద్ నథీ
కె రూప్ హెతునర్వానాకే సాయే
..............."

అవసాద భరితాలయిన ఈ క్షణాలు ఎంత మార్మికంగా ఉన్నాయి? మర్మభరితాలేగాదు, మర్మాన్ని స్పృశించేలా ఉన్నాయి కాని ఏం ప్రవంచం?

"వక్త్ అగర దస్తక్ దే
తో అప్నీ ఆంఖోంకే ఘూంఘట్ ఖోలో
.... "

ఈ వశీవంతంలో సారమయమైనది ఏమిటి?

"ఆ జే రహాం హేం
హమ్ ఫూలోంకి దో కష్తియాం హైం

కర్పూరగౌరమూ, కరుణావతారమూ, సంసారసారమూ అయిన దానితో పర్యాయంగా ఎంచుకుంటే, ఈ బాహువులు భుజగేంద్ర హార సమమైన బాహుపాశంలో బద్ధనిబద్ధ యుగనద్ధమైన శీతలజ్యాలకు ప్రతీకాలు, ఛాయా భాసాలు, వశీతికిరణాన్ని స్పృశించి, ఆలోకవికీర్ణంచేసే సౌందర్యాలు.

"తుమ్హారీ బాహేం
ఫేలోం వర్ రక్ప్ కర్తీహుయీ చాందినీకీ మానింద్
.. .."

శేషజ్యోత్స్నా తిమిర—మిహిరాల వెలుగునీడల సమ్మిళనం ఈ కావ్య సౌందర్యం దానినే అభివ్యక్తీకరిస్తున్నది. లోమ, అనులోమ, విలోమాలపై విశ్వాసం కలిగిఉంటే, ఈ కావ్యసంకలనంలో లభించేవి సత్యం,శివం, సుందరం.

బాలచంద్రరావ్ తెలంగ్

[తెలుగు అనువాదం ఉస్మానియా విశ్వవిద్యాలయ హిందీశాఖలో రీడరు డా॥ భీంసేన్ నిర్మల్.]

ఇందిరవ

ప్రేమతో

"ఒక్క-రోజే కావచ్చు కానీ
అది చరిత్ర పెదవుల్ని చుంబించె
రెండు కిరణాల్ని ముడివేసి
అక్షర జగత్తు
మెడలో వేసింది.. .
నాకు తెలుసు ఈరోజు ఉభయ ప్రపంచాల
కవితా పేటిల్లో
సువర్ణాక్షరాల మాల వేయించుకుంటుందని."
("ఆరోజు" నుండి)

పడవలు - తెరచాపలు

[రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా 25-1-78 సాయంకాలం ఢిల్లీలో ప్రసిద్ధ హిందీకవి దినకర్ అధ్యక్షతన జరిగిన ఆకాశవాణి జాతీయ కవి సమ్మేళనంలో చదువబడింది. స్వర్గీయ బంగబంధు శ్రీ షేక్ ముజిబుర్ రహమాన్ గారికి అంకితం చేయబడింది]

ఆకాశంనుంచి తెగి సూర్యుడు
నెత్తురు పేరుల్లో పడ్డాడు
పూలరంగులు ఫిరంగులు
ఢీ కొన్నాయి.
పక్షుల గొంతుల్లో పాటను పుచ్చుకొని
పారిపోయింది రాత్రి
కోటికళ్ళలో అగ్ని
అయిందొక బ్రహ్మాండ శతఘ్ని
నిశ్శబ్దంగా ఉన్న శతాబ్దాలు
నిగళాలు త్రెంచుకొని నిల్చున్నాయి
వింధుకంఠంలో వేసినకేక
కాలపు పొలిమేరల్ని కుదిపింది
జీవనకుహరంలో స్పందించే ధ్వని
బ్రద్దలై భూవలయం దద్దరిల్లింది

పిడికెడు మట్టికోసం కాదు
ఒక పుట్టుక కోసం
పొత్తిళ్ళలో పిడికిళ్ళు విచ్చే
ఒక చేతన కోసం
గాలికోసం కాంతికోసం
గగనంలో ఎగిరే రెక్కలకోసం...
ఓ ధరిత్రీ! ఓ జననీ! నిశ
మ్రుచ్చిలించిన ఆ పాటను
మళ్ళీ పక్షుల గొంతుల్లో పెట్టు
ద్వేషం గూడు కట్టుకున్న గుండెల్లో
జీవనప్రేమ వెలిగించు
నీరు, గాలి, ఆకాశం, మనిషి
నిర్మలంగా ఉంచు
తన పవిత్రత్వాన్ని మహిళల
నుదుటి కుంకుమతో
యువకుల వేడి నెత్తుటితో
కొనడానికి సిద్ధపడిందా నేల!
ధూమ్ర మేఘ పంక్తుల్లో
తేలుతూ పాటలకొంతులు పుక్కిలించే
ముఖాల గుంపులు
రత్నాల స్మృతులరెక్కలు
సంతరించుకుని
అనంత నీలిమ అందుకున్నాయి

జనతను బంధించే దెవరు
సముద్రాలకు ఝంఝామారుత్తుకు
సంకెళ్ళు వేసే దెవరు
అరే! మూర్ఖుడా! చరిత్రలో
గాలులూ అడవులూ కొండలూ
విప్పే ఆ పురాతన బొంగురు గొంతుక
వినిపించడంలేదా!
చూడు
ఆశలు రక్తబిందువులు కలిపి
అల్లినదండ వేసుకుని
వస్తున్నాడు
కాళ్ళకు తగిలే ఖండాలను
ఖండాంతరాలను గగనంలో
ఎగర దన్నేడు
సముద్రాల్లో సముద్రగ్ర కెరటాలు రేపాడు
కొండలు దిండ్లుగా విశ్రమించాడు
ఉషస్సు మృదువుగా వాడి
ముఖంమీద చెమట బిందువుల్ని
రక్తపు మరకల్ని తుడుస్తోంది
చిన్న గగనంలో గాయంగా ఉన్న
సూర్యుడు, ఆవాళ
మణులూ మాణిక్యాలూ వెదజల్లుతున్నాడు
చిన్న నెత్తుటి బురదలో

పిశాచాలు తాండవం చేసినచోట
ఇవాళ పచ్చటి గమిక్కలో
నెమళ్ళు నృత్యంచేస్తున్నాయి
గంగ ఒడ్డున బ్రహ్మపుత్ర ఒడ్డున
ఆడుకునే పిల్లలు
కాలంలో పడవల తెరచాపలెత్తారు.
హిమాలయాలు
మందస్మిత శృంగాలతో తమ ఒడిలో
ఆహ్వానిస్తున్నాయి వాళ్ళని
క్రొత్తసూర్యుడు క్రొత్త ఉదయాన్ని
సువర్ణ కిరణాలతో
స్నానం చేయిస్తున్నాడు.

ఆ రెండు కళ్ళు

[కవి దీని మాతృకను ఇంగ్లీషులో వ్రాసి తే 16-6-1972 న [illegible] కాశీపీఠలో అంకితం చేశాడు]

"ఇన్నాళ్ళెక్కడున్నావు నీవు" అన్నాయి
నా పెదవుల మృదుపుష్పాలైన అక్షరాలుగా మారిన
జన్మాంతర నిరీక్ష మధువుతో తడిసి——
కానీ ఈ జన్మలో ఇదే మొదటిసారి
నిన్ను చూశాను...
మహాజన్మల సమూహాలకు పూర్వం
నాలో నీవు నీలో నేనూ ఉన్నాము కాబోలు...
ఆ కనులు— నా సువర్ణ ఇంద్రనీలాల గనులు——
నాటిలో తిలకిస్తూ పులకిస్తూ పోతే
హిమాలయ శిఖరాలధిష్ఠించిన ఒక నగరం
తారల తీరాల కెగిరిపోయే ఒక పతంగం
కోటి కిరణాల అంతరంగం
ఆ లోతుల్లో చూశా నీ సత్యం——
ఏవో తెలియని రహస్యాల కోనలు మసలే
ఆ కన్నుల్లో దర్శించాను, ఎప్పుడో నిష్క్రమించిన
నా పరిమళాల ప్రపంచాన్ని——'

అదృశ్యమైపోయిన నా బ్రతుకుల కోనల్లో కానల్లో
ఒయ్యారంగా, దారికోసం ఇటు అటు
సంచరిస్తున్న ఒక అవ్యక్త షహనాయీ స్వర ఝరి—
పేలవ చరణ విన్యాసాలతో వచ్చి ఉషస్సు
చుంబించే నిశ్చల వనభూములలోకి
చంద్రకిరణం నించి మెల్లగా జారి వచ్చిన
ఒక అప్సరసలాంటి హిందోళరాగ లహరి—
చెంగావి లేమొండలవంటి వలువలు దాల్చిన రాజమహిళలు
మన సర్వేంద్రియాల కోర్కెలు గూడు కట్టుకున్న,
వారి అల్లిన ఇరుల కురులలో చెరలాడే
కుసుమ తుందిల గంధిల నీలిమలు—
వారి మృదుమధువుల పెదవులపై
అల్లిబిల్లిగా అలమిన చిరునవ్వులు—
కోటలలో తోటలలో మేడల నీడల
పట్టుల్లో కూర్చుని
చెలికత్తెలు ఋతుగీతిక లాలపిస్తుంటే
కురంగి కన్నులు విప్పి చూస్తుంటే
రంగుల విహంగి పురివిప్పి నటిస్తుంటే
ఓ! ఏమి స్మృతులు! ఎన్నో స్మృతుల వెనుక
నిలిచి పిలిచే సుందరాకృతులు—
ఆ విదూర వింధ్యోత్తర భూములు—
రాజపుటానా ఎడారి ఇసుకలలో
మలుపులు తిరిగే అనంతమార్గాలు దుర్గాలు

ఆ గిరులు ఆ నగరులు ఆ ఝరులు ఆ తరువులు—
ఏ చిత్తరువులు మా నాన్న గ్రంథాలలో చూచానో
ఒంటరి బాలుణ్ణిగా మేడ మెట్ల మూల
ఏకాంతంగా కూర్చొని చూచానో
నా అవ్యక్త మనఃకుహరాంతరాలలో వెతికానో
ఎప్పుడో పోగొట్టుకున్న ఏదో సౌందర్యం కోసం—
అది— ఆ సౌందర్యం!
ఇదిగో— దొరికిం దిప్పుడు ఈ కళ్లలో
దూరాన ఉదయించే ఆ ప్రాచీరేఖలో
పుట్టుక కోసం నిరీక్షిస్తూ
చిరునవ్వులు చిందే మోములతో కనిపించే
నా పుట్టని ప్రియశిశువుల జననీ జనకులు
అయిన ఈ రెండు కళ్లలో...

నూతన తీరాలు

[దీన్ని జనవరి మొదటి తారీఖున కవి మొదట ఇంగ్లీషులో వ్రాశాడు. తరువాత ఇది కవి తెలుగు అనువాదం.]

రోదసి మరింత గంభీరంగా మారింది
నన్ను ఒంటరిగా చిక్కించుకుని
రహస్యంగా
ఒక గర్జించే మాట చెప్పింది—
నీవు నమ్ముతావా నెచ్చెలీ
ఈ రోజులింకా క్రైస్తుల క్రాసుల రోజులని,
నిజంగా నమ్ముతావా?
కాలచక్రం తిరిగి తిరిగి
జీవితాన్ని క్రాసుగా మోసిన క్రైస్తుగా
మరిచిన ఈ రోజు
ఒక నూతన యుగ సూర్యుడు ఉదయిస్తున్నాడు
మనకోక కానుకగా పట్టుకువస్తున్నాడు
ఒక నూతన గీతను
విప్లవాన్ని వీర మరణాన్ని ఉద్ఘోషించే
ఉచ్చైస్స్వర గీతను :
ఇవాళ ఈ సాహసోపేత నూతన యుగం
సంకెళ్ళు ఛేదించి మహాశక్తిగా మార్చిన

మనిషి
అమృతంకోసం ఆకాశలోకాల కెగిరిపోతున్నాడు :
అవని వీథులమీద పెట్టిన అడుగుల వాలిక
అనంత వీథుల్ని ఆక్రమిస్తున్నాడు...
నేటి క్రైస్తు నిన్నటి క్రైస్తును కలుస్తున్నాడు
ఎలా
ఒక మహాగరుడుడుగా
పాడని పాటల పూలకొమ్మను ముక్కున
ధరించుకొని ఎగిరిపోయి
మనుష్య అవగాహన సీమల కావలితీరాలలో
కలుస్తాడు
శ్రామికు తన మానవ గానరసనాములతో
సువర్ణాభిషేకం చేస్తాడు,
నెచ్చెలీ పరుగెత్తే ఈ ప్రవాహంతో కలిసి
పరుగిడుదాం పద
రేపటి ప్రభాతాల జ్వాలల్ని
కలుసుకుందాం పద —
రోషద్వేషాల కూలంకషల ఘోషలు
పచ్చటి కాల శాద్వలాల్లోకి ప్రవహిస్తున్నాయి
అక్కడ జీవిత దర్ప పల్లవాల్లో
మోసులెత్తిన మృదుల పుష్పాలం మనిద్దరం —
ఇనుపరంగు ప్రత్యూషాలు
తుపాకి మందుగంధాలు
కందళ్లో విహరించే కవన కంఠాలివి

మేల్కొల్పుతున్నాయి
ఒక యుగపు నినాదాలూ సిద్ధాంతాలూ—
ఆ యుగపు చెత్తఅంతా—
చరిత్రతో కలిసి వెళ్ళిపోయాయి,
అనుకోకుండా అవతరించిన ఉషస్సుకోసం
వంగే నింగినించి నిష్క్రమించే నక్షత్రాల్లా
ప్రాచీరేఖమీద ప్రాకే పర్వత శ్రేణుల్నించి
పారిపోయే ధూమ్ర పంక్తుల్లా—
ఆ చెత్తని కీర్తిస్తూఉన్న మనం మాత్రం
యుగాంతాన మిగిలిపోయాం వంచితులంగా,
వెళ్ళిపోతూ రేపిన ధూళిమబ్బుల్లో
దారిప్రక్కన దిగబడిపోయిన ప్రయాణీకుల్లా
వాలే సంధ్యను జాలిగాచూస్తూ
ఉదయించని ఉషస్సుల కోసం
ఉత్కంఠతో అర్రులు చాస్తూ—
ఓ మనిషీ! నీవు యుగశిశువు. కేవలం
కాలగర్భపు అర్భకుడివి
అజ్ఞాన మధురిమలో తేలే కిశోర శశివి
నిశలోనే శోభిస్తావు—
మతాలు అభిమతాలు విశ్వాసాలు
మొదలైన దుస్తులూ ముస్తాబులూ
విప్పివేస్తే
నీవు సరళమైన తరళమైన సరిత్ ప్రవాహానివి!

కోమల హస్తాలు నిశ్శబ్దాకాశాల
నిరవధికతలోకి ఆడిస్తూ
శ్యామల తృణపీఠల్లో ప్రవహిస్తావు
శోభించే పుష్పాల కోవెల
నటించే నెమళ్ళ క్రేపుల
ఒక పేళం గీతికలా మహా
సముద్ర ఘోషతో ఐక్యంకోసం
ఆకాంక్షిస్తూ—
మనః కులాయంలో గ్రద్దలు
చూపులు విదూర స్వప్నవలయాల్లో చిక్కుకుని
యెదలో జ్వలించే ఎగరలేని శిఖరాల వంకచూస్తూ
కాకలీ కంఠంతో విలపిస్తున్నాయి—
అగ్నిపర్వతాల గుండెలు
ఘుర్ఘురధ్వనులు చేస్తున్నాయి
ఉద్రేక భావలావాప్రవాహంలోపడి మానవుడు
నూతన తీరాలకు కొట్టుకు పోతున్నాడు
ప్రాక్ పశ్చిమాల మధ్య
వెలుగు చీకట్ల తీరాల మధ్య
ఇటూ అటూ కొట్టుకుపోతున్న
మండే సూర్యమండలంలా మానవుడు
తీరాన్నుంచి తీరానికి కొట్టుకుపోతున్నాడు
వెన్నెల పరిణామానికి వంగిన కాలం
విశ్వాసాలను విజ్ఞాన శోధాలను
విభ్రాంతులు చేస్తోంది—

అదిగో వినబడుతూ ఉంది మానవుడి
తడబడే అడుగుల చప్పుడు,
దేవాలయాల గోడలు పట్టుకుంటూ
రక్త ధారలు కార్చుకుంటూ వస్తున్నాడు,
ఏ గోడల నీడల్లో కాళ్ళువిరిగిన దేవుడు
తన్నిటి మడుగుల్లో పడున్నాడో
ఆ గోడల మీద వాలుతూ
తూలుతూ వస్తున్నాడు—
తన నిస్సహాయతకు తనని తానే
శపికరించు కుంటూ
కాలపు ఇనపగుండు బుజానమోస్తూ
వస్తున్నాడు.
కానీ ! చూడు ! ఆ మనిషే
యుగాల సంధిలో నలిగి ఈ నాడు
చరిత్ర పురాతన గుహల్లోంచి
ప్రతిధ్వనించే పొలికేకలా
ఆకాశం మీదికి విరుచుకు పడుతున్నాడు
అసత్యాన్ని శిలువకు పంపిస్తున్నాడు !!

నీవు

[వీనస్ డి మెలో అనే అందమైన రోమన్ ప్రేమదేవత శిలావిగ్రహాన్ని కవి పారిస్‌లో చూచి ఉత్తేజితుడయ్యాడు, తరువాత రోములో అక్టోబరు 1970లో ఈ పద్యం వ్రాశాడు]

మాట్లాడు - తరుణీ!
ఒక్కసారి మాట్లాడు
అదృష్ట తీరాలనుంచి అవతరించి
నా నేత్రాంచలసీమల్లో శక్రధనువులా వెలసిన కలా!
గులాబీ మొగ్గల్లాంటి ఆ పెదవులు విప్పు—
నా అపరిపక్వ జన్మాంతర కెరటాల గదిలో
కాలకుహర శయ్యా సుషుప్తి గరిమలో
ఎన్నాళ్ళు నిదురించావో - వీనస్ డి మెలో!—
మెలో — అలో — క సౌందర్యరాశీ!
వ్యథగా రాలిపోయేవి నా తోటలో రోజా పూచే రోజాలు,
ఇన్నాళ్ల నీవు కనుపించావుగాదు
నీ చిగురుపాదాల మీద ఉందామంటే—
రోములో ఏకాంత శిథిల శిలా ద్వారబంధంలో
కనుపించావు...
ఏ సౌధ శిలాద్వారమో ఏ శిల్పి
స్వప్నరేఖా సమున్మీలనమో....

పేదలుగా జాడలుగా కనిపించే కొండ కోనల వెనక
చెట్లకొమ్మల వెనుక సంధ్యాకాల దీధితిగా కనిపించావు
కాలపు గులాబీలు దోచుకొని, నెలవంక
తెంపుల ధూళి వెనుక విడిచి, పారిపోతున్నట్లు
కనిపించావు ... .
ఆ రోమన్ అస్తమయం మైకేలేంజిలో
బ్రతుకు వెన్నెల వన్నెలతో పూంచిన
కల్మరిత తూలికలా ఉండేను—
ఏ కన్నులు మిన్నులు విరిగిన పిలి శకలాలు,
రెండు విహంగాలుగా, రెక్కలు వచ్చిన
రెండు ఇంద్ర నీల మణులుగా అనంత
వీధుల్లోకి ఎగిరిపోయి ఉంటాయి—
భూగోళపు పడమటి అంచులు కురిసిన వెన్నెల మంచులు
నీలో దర్శిస్తున్నా .... దౌర్బల్యమూర్తులు దాల్చిన
శతాబ్దాల స్కంధాలపై లేస్తూ పడుతూ ఉన్న
నగరాల సామ్రాజ్యాల యశశ్శైత
నీలో చూస్తూ ఉన్నా, చరిత్ర పేజీలు
నా గుండెల్లో రెపరెపలాడుతుండగా—
నిన్ను చూశాను నన్ను మరచాను
ఒక తియ్యటి కల రాయంచలా
నా మధుర నిదురలోకి వచ్చింది ఒయ్యారంగా,
తేలియాడుతూ వచ్చింది తెలిమబ్బు తునకలా—
సంతోషపూరిత వేలానిలా
నే నాకాశపు నీలిబాహువుల్లోకి ఎగిరిపోయాను

నా మనస్సుకు రెక్కలు వచ్చాయి—
ఏదన్నా చెప్పు. ఓ చెలీ ఏదన్నా చెప్పు
ఈ పూల నిట్టూర్పుల ముసురుకున్న
నిశావేళ గడచిపోకముందే ఏదన్నా చెప్పు—
ఎన్ని రాత్రుల వెన్నెల లహరుల్లో జలకా లాడేవో
ఎన్ని గులాబీ సంధ్యల ఎరిసిగాలు అనుభవించావో
ఎన్ని ప్రత్యూష సమీర తరుణాంకురాల నీ కోమల
బాహువుల చుంబిస్తూ పరవశించాయో
చెప్పు, సౌందర్యరాశీ.
నీ అతిలోక మూర్తి పెదవుల మధువులపై
నా మానవ కళంక స్పర్శలు సోకునా. నీవసే ఓ చెలీ
ఈ నిశ మనస్సు విడిచిపోక ముందే చెప్పు
కాలం తన గర్భంలోకి లాగుతున్న ఏ శిల్పి నీ కన్నుల్లో
ఇన్ని ప్రేమనగరాలు తీర్చినాడో
ఆ కన్నులతో నగరాల సాగరాల
సమూహాల సామ్రాజ్యాల నాగరకతల
పెరుగుతూ విరుగుతూ ఉండటే చూస్తున్నావా!
ఉదయాస్తమయాల రెక్కలపై ఎగిరిపోతున్న
కాల విహంగాన్ని చిరునవ్వుతో చూస్తున్నావా—
ఏఏ వయువిందిన బాటసారుల ఆశాంచల వీథుల్లో ఉషస్సులా
ప్రఫుల్ల మల్లికలా వికసించావో
ఎందరి జీవితాలను ప్రేమ జరీ పోగుల
అల్లికలతో అలంకరించావో
ఎందరి కన్నుల్లో రంగు రంగుల కలల పులుగులకు

కోర్కెల పట్టుదారాలతో వేళల ఆశల గూళ్ల నిర్మించావో
అదంతా చెప్పు
క్షణాల ఒంటెల బిడారులు జీవిత ఎడారుల
అంచులు చేరక ముందే మాటాడు, సుందరీ!
నా తలపుల నవశాద్వల సీమల్లో
వలువలు తొలగించి శరీర మౌక్తిక ధవళకాంతులు
వెదజల్లుతూ నా వైపుకు నడుస్తున్నావా, సుందరీ
ఇటు రా—
నీవు శిలవు కాదు కలవు కాదు నా వలపుల వలలో చిక్కిన
శబలవర్ణ సంచాలిత శఫరివి, ఒక అనిర్వచనీయ క్షణంలో
నా కోటి నాడుల దారుల్లో
విరిసిన సౌందర్య రసానుభూతివి—
క్రూరమైన దైనిక జీవితం ముక్కలు చెక్కలు చేసిన నన్ను
కలిపి జీవం పోశావు
నిన్ను దర్శిస్తూ సర్వేంద్రియాలతో
స్పర్శిస్తూ పరవశించే వేళ
నా ఒడినిండా మధుర స్వప్నాలతో నింపావు.
నిన్ను గూర్చిన భావాలు హంసల జాలులా
పూలపడవల్లా
నా సర్వాంగ శోణిత
సరసీజలాల్లో సంచరిస్తున్నాయి.
ప్రేమొక మకరందమైతే నే నొక పుష్పాన్ని
నీ కోమల పాదాలతాగ్రాలు పూచిన పుష్పాన్ని—
నీ కౌగిలి ఒక వెన్నెల లోగిలి

ఓహో, ఏమి జరిగింది నీ కౌగిట్లో నాకు:
తొలి ఋషుల అగ్నికీలల్లో మంత్ర గ్రామాలు దర్శించినట్లు
నీ కౌగిట్లో ప్రేమజ్యోతిని చూచాను.
నేను నీ భౌతిక మూర్తికోసం రాలేదు:
వచ్చా నొక కిరణం కోసం ఒక కవితా చరణంకోసం
కిరణాల్లో స్నానం చేశాను
మృదు మధుర స్మరణల్లో గానం చేశాను
నన్ను నేను చేరుకున్నాను.

చీకటి దయ్యాలు

ఎవరు రానిస్తారు ఈ రాత్రిని!
ఆ పిండారసుందరి నెందుకు పోనిస్తారు . . .
రాత్రి అడుగులచప్పుడు వినిపిస్తే
చాలు
గుండె గుబగుబలాడుతుంది
సాయంత్రపు రక్తంత్రాగి
వికటాట్టహాసం చేసే ఆకాశపు నోటిలో
భీకర దంష్ట్రాపంక్తులు
సితశోణిత నక్షత్రాలు
ఉఫ్ ! దిశనించి దిశవరకు ఈ శర్వరీ నేత్రాల్లో
ఎంతటి గాఢ తమస్సు !
ఇది ఒక పీడకలలగూడు
విహ్వల మనః శకలాల్లో పుట్టిన
కుటిలాకృతులు తాండవించే నీడు—
చీకటి దుప్పటిలో ముఖం దాచుకుని
భ్రాంతుల ఉడుపులు తీసి
కడుపులోకి కనుక్కున
ప్రశ్నతో పొడుచుకుంటాను
రక్తధార లెగజిమ్ముతాయి

రేపటిలలిత చేలాంచలాన్ని మలినం చేస్తాయి
లేనికళ్ళు వెడదలు చేసి
విడుదలైన కంకాళాలేవో
శిథిలస్మృతి సౌధాల్లో
ఇటూ అటూ సంచరిస్తున్నాయి
ప్రసన్నకాలాన్ని కబళిస్తున్నాయి
మదిని విశ్లథంచేసే గొంతులతో
గాలిని కళ్ళలా చేస్తున్నాయి—
ఆనందం
ధ్వస్తభ్రష్ట అయిన మనీషి ప్రాణశ్వాస
అది ఈ యుగపు వికృత సత్యాల
కఠిన శిలాశిఖరాలమీద నిలువలేక
దూకబోతోంది
భయంకర సముద్రం వికటాట్టహాసం చేస్తుంటే
తిరస్కారంతో తరగల నురుగులు
పరుగులెత్తుతుంటే—
ఆస్వాదించిన అనుభవమంతా
ఎముకల ప్రోవులై పోతూఉంది
వాస్తవాన్ని ఆశ్లేషించిన రక్తమాంసాల్ని
కాలపుతోడేలు పూర్తిగా నాకివేసింది—
మనశ్శోకకోరై విశ్వపు వక్రరేఖమీద
కూర్చుని
అవసరంలేని చింతల సంకతుల్ని
పొదుగుతూ ఉంది.

నా కుఱచపీడని చూడటానికి
నాకే అసహ్యంగా ఉంది
ఓ భగవంతుడా !
ఈ పీడని పెరకవోయ్ ఒక గొడ్డలివై ...
జీవం ఏ జీవంతో స్పందిస్తుందో
ఆ జీవకిరణ స్వరూపిణీ !
శాంతీ !
నీవునన్ను మోసంచేస్తున్నావు
నా శాంతుల్ని భ్రాంతులుచేస్తున్నావ్—
ఎందుకురావు ?
ఈ తిరోగమించే ఆశలు
ఈ జ్వలించేకోరికలు మిళితమైన
ఈ దయనీయ నాటికపై
యవనిక ఎందుకు జార్చవు ?

ఏవో చినుకులు

నిన్నూహించి రెండుముక్కలు చెపితే
ఆవేరెండు రెక్కలయి— ఓఃహ
విహాయసంలో తెగిరిపోతుంది
అదే ఒకగీతం అవుతుంది
అదే ప్రేమ కపోతం అవుతుంది—
కలల తామరరేకుల్లో నిదురించే
మధువు వధువై నిలుస్తుందా
పూలవాడల్లో పుప్పొడి బాటల్లో
దొరికిన ఒక శబల మనః శకలిక
ఈ జీవన మేఘాల్లో ఇంద్రధనుస్సౌతుందా ?
ఆ మత్తెక్కిన అవ్యక్తక్షణాల తెరల్లోనించి
నావైపు గంతులేస్తున్న ఆ కళ్ళెవరివి
కొండవాగుల పలచటి కెరటాల్లో
చలించే చేపల్లాంటి కళ్ళెవరివి ?
యుగయుగాలు నీకోసం వెతికాను
ప్రత్యూష ప్రదోషాల రంగులపొలిమేరల్లో
ఆశలూ ఆకర్షణలూ లేని ఎడారుల్లో
వెన్నెల ఓలలాడే పచ్చిక బయళ్ళలో;
మబ్బుల మందలు ఆకాశపు బయళ్ళలో

పరుగులెత్తుతున్నప్పుడు
చినుకుల పిల్లలగుంపులు, పందిటి
ముందట చిందులాడుతున్నప్పుడు
శీతలవాయువు కిటికీలో
ఈలలు వేస్తున్నప్పుడు
మది దిగులుతో క్రుంగిపోతుంది
వాననీటి పాయల్లో
రాత్రి వెలుగునీడల్లో
ఒంటరిగా పోయే
కాగితపు పడవలో
కలిసి వెళ్ళిపోతుంది——
విధి నా యెదపై విసిరిన ఎర్రగులాబీ!
వెన్నెల పోగులతో చీరల్లేను
తారలతో దండగ్రుచ్చాను
కవితల వయస్సులతో హృదయపాత్ర నింపేను
నీ మృదుపద విన్యాసాలకు తలపులు
పూలదావగా పరచాను
మెల్లగా రా! చల్లగా రా!
ఓ ఎర్రగులాబీ!
కొమ్మల్లో నిదురించే కుసుమసమూహాల
పరిమళ నిశ్వాసాల్లో పరవశిస్తోంది నిశ్శబ్దం;
యెద దీపావళి చిచ్చుబుడ్డిలా
వెలుగుల పూలు విరజిమ్ముతోంది
వెన్నెల లుమిసే వీహాయసంలోక;

కలలు కన్నీటిలో జలకాలాడుతున్నాయి—
ఈ మిగిలిన క్షణాలుకూడా రాలిపోకముందే
రా: నీతెలి తామరపూవు తనువును నా
ఉచ్ఛ్వాస నిశ్వాసాల ఊయ్యాలలో
ఊపుతాను.
నా గుండెకార్చిన రక్తపూరంలో
తడిపింది సంధ్యాప్రతీచి చీర—
అనురాగంలో విశాపూరం కలిపి
జీవనచషకంలో నింపుకుని
సుఖదుఃఖాల మఖమల్ దుస్తులతో
బాధామయగాధల జరీతలపాగదాల్చి
కాలపుగుమ్మంలో కునుకుతూ
కూర్చున్నాను.
నా చూపులు నీ మోముపై ఎడినప్పుడే
నిదుర నా కన్నులు విడిచింది;
అంతః స్నాయువులు కోమల తంత్రులై
మధుర రాగాలొలుకుతున్నాయి
యెదమృదంగ ధ్వనులు పలుకుతూ ఉంది;
వీచులై త్రాచులై రక్తం నృత్యంచేస్తోంది.
ఈ శిథిలాలయంలో ఆశల అగరు ధూపంవేశాను
తరుముకునివచ్చే చరమనిమేషాంధ కారంలో
రెండుచేతుల్లో ప్రాణజ్యోతిని పట్టుకొని
నీ కోసమే
ఎదురు చూస్తున్నాను.

ఈ రాత్రి

ఈనాటి చంద్రుడ్ని మరచిపోలేను
ఏ నాటి అర్థాలో త్రవ్వి తెస్తున్నాడు
ఈ తారలు తోరణాలై నా అనుభూతి పండుగలో
పాల్గొంటున్నాయి.
ఈ గాలి ఏ పూల సందేశాలు మోసికొని వచ్చిందో
ఎప్పుడో ఎక్కడో నేను పారేసుకొన్న
మధుమాసాన్ని గుర్తుకు తెస్తూ ఉంది
ఈ తావు లే యెదల వ్యథలు పెనవేసుకుని
వచ్చాయో
ఒకప్పుడు నా అగాధాల్లోకి జారిపోయిన
దేదో లోవల గ్రుచ్చుకుంటూ ఉంది.
జడివెన్నెల వాన జల్లుల్లో తడిపి వచ్చిన
కోర్కెల రెక్కలచప్పుళ్లు
నిశ్శబ్దపు సాలీడు గూళ్లు కట్టుకుంటున్న
నా గుండెల మండువాలో వినబడుతున్నాయి—
కనుగొనల్లో తొంగి చూచిందొక అశ్రువు.
ఒక విధుర విషాద దూతిక. గత జీవిత
ఇంద్రచాపకాంతులు విరజిమ్ముతూ
చెక్కిలిమీదికి అవతరిస్తోంది షోకుగా

అది పోతే పోయింది, ఇన్ని
గుర్తులు విడిచిపోవాలా!
ఒక వేయి పరిమళాలు, వేయి గుసగుసలు
లక్ష రంగులు, ఎంత ఇంద్రజాలం
వెనక మిగిల్చిపోయింది!
అది పోయింది కానీ, కన్నుల్లో నిల్చిపోయింది.
అతి నాజూకుగా ఏదో గీతిక నన్ను చేరుతూ ఉంది,
నఖ శిఖపర్యంతమూ వేయి కోమల హస్తాలతో
స్పృశిస్తూ లాలిస్తూ ఉంది.
మనస్సు వెళ్లిపోయిందెక్కడికో మమతల
పందిళ్లలో మల్లెపూలేరు కునేందుకు
కాలదూరాల తీరాలు విడిచి స్పృహ
అనుభూతిలో ఊలకాలాడుతూ ఉంది—
మింటి నడుమ ఉన్న సూర్యుడికంటె
కొండలమాటుకు వెడుతూ మిగిలిన
సూర్యుడి ముక్కలో అందమెక్కువ
ఆ ముక్కలోకంటె సూర్యుడే పోగా
మిగిలిన సంధ్యారాగ రేఖల్లో
సోయగం హెచ్చు
వినబడే గీతికంటె గీతి విడిచిపోయిన
తలపుల మెలపుల్లో లాలిత హెచ్చు
బాధకంటె బాధ మిగిల్చిన గాధకు పదునెక్కువ
గాయంకంటె మచ్చకు గొంతెక్కువ
అనుభూతి కంటె స్మృతి బలీయం

పిలిపిడలు మెదలే తన విశాల నేత్రాలు విప్పి
ఈ రాత్రి నాతో గుసగుసలాడుతూ ఉంది
ఈ రాత్రి ఒక సుందర దృశ్యం మాత్రమే కాదు
సుఖము దుఃఖము అందము ఆనందము
ఆశ విషాదము వేడుక వేదన స్మృతి విస్మృతి
అన్నీ కలిపి తన జీవరక్తం పిండి
పండించిన ఒక అవ్యక్త మధుర క్షణం
కాళలే సీ రాత్రి భావ మధురిమకు
లొంగిపోతున్నా నాత్మ సరిగమకు
ఇది పన్నిటిలో కడిగిన క్షణం
ఇది గీతికలో తడిసిన రాత్రి...

ఒక్క క్షణం

కాలం చిరునవ్వు నవ్వింది
ముళ్ళ పొదల్లో ఒక పువ్వుపూచింది
మన మీయుగం కన్న కలలం
ఈ క్షణం మన మీ తృషిత
యుగానికిచ్చే సలిలం:
ఏ క్షణంలో నేను జీవితానికి ఋణపడ్డానో
ఆక్షణం నీవు నాకిచ్చింది,
నేను నీకిచ్చింది—
అది గాలి కెగిరిపోయే ఎండుటాకు కాదు
గగనంలో ఎగిరే నీ చంచల చేలాంచల రేఖిక
నన్ను ఎలుగెత్తి పిలిచే ఒకప్రేమ విహంగి
రంగుల రెక్క:
దానికోసం నేను బ్రతుకు కావల్లో
పువ్వుల కోనల్లో, దాని నీడనావలా
ప్రాకే తెలితామర కొలకుల కెలకుల్లో
పరుగు తెత్తుతాను—
చూడు నా కళ్ళలోకి
ఆరక్తనదుల కావల, ఆ సిందూర
సంధ్యల కావల, ఏముందో చూడు—

అదిగో ఆక్షణాన్ని బుతువుల గాయాలవించి
కారే రక్తధారలతో తడిపి తెచ్చాను;
ఆ విరిసిన కషాయ సంధ్యామండాల
కింజల్కాలనించి త్రెంపుకుని వచ్చాను.
ఆ జీవన దానాన్ని – ఒక్కరాత్రి
ఒక్క పగలు. . .
సుఖదుఃఖాలకూ రాగద్వేషాలకూ
ఆవలనిలిచి మది ప్రమచ్ఛిలించే
ఉన్మీలిత శాద్వల వనభూములు
మీద నిల్చి మనవైపు వచ్చే ఆ
క్షణాన్ని తెచ్చాను—
ఆ ఒక్కక్షణం లేకపోతే, నేను
ఇలా బ్రతుకుతుండే వాణ్ని కాను.
ఈ కాలంలో పుట్టడం మన అదృష్టంకాదు,
మనం పుచ్చుకొనటం కంటె
ఇచ్చుకొనటం ఈయుగ లక్షణం —
అంతర కల్లోల సముద్ర ఘోషలో
కలసిపోతున్నాయి వేదనతో కుమిలే
గగనపు గుసగుసలు.
ఏమిటి! ఈ పేజీలు రెపరెప లాడుతున్నాయి
జీవన ఝంఝూప్రభంజనంలో
చేతిలో చిక్కిన విహంగి రెక్కల్లా—
ఆ పేజీల్లో ఏముంది? విరిగి పోయిన
మానవతా శిథిలాలు, శిథిలాల్లో విషాద

పారావతాల దైన్య స్వరవలయాలు——
మనస్సు, భయంకర భావ పరంపరలు
వెంటాడుతుంటే
ప్రాణాలకోసం పరుగిడుతోంది
అడవుల్లో రేచులు వెంటాడే హరిణిలా..... ..
ఈ కాలంలో నీకిచ్చేకానుక
మన జీవన మాలిక—ఇదిగో ఈఒక్క క్షణం
నీ కన్నుల కలువల కొలకుల్లో
వెయ్యి చంద్రవంకలు చూచాను
కలలకు నాకన్నులు తిన్నెలు చేశాను.—
ఒక స్వప్నం అయిన జీవితంలో
నిజంకోసం వెతకబోకు
స్వప్నాన్ని మధురస్వప్నం చేసుకో,
ఆక్షణం వచ్చి పిలిచినప్పుడు
చిరునవ్వుతో వెళ్ళు... ...
దుఃఖాలకు అలవాటుపడ్డ నీమది
జైలుకు అలవాటయిన ఖైదీ—
తుఫానుతో గాలితో చీకటితో
చెరలాడు తావెందుకు,
మేఘాలతో ఎందుకు నీకాఖేల!
అదిగో! ప్రత్యూషపు ధవళిమ
నాదోసిట కుంకుమ నింపను వస్తోంది:
ఓ! జీవన తృష్ణా! తిరిగి రా!
ప్రేమరసంతో నీ గొంతుక తడుపుతాను

ఈక్షణాన్ని నిముష నిముషమూ
చప్పరిస్తూ ఖాదాంపద—
ఈజీవన హాలాహలంలో
రెండు అమృత బిందువులు కలుపుదాంపద;
ఈరాత్రి చీకటి చీరని చింపి
పసిడి కిరణాల తరుణాలలో తడుపుదాం
మరొక రెన్నాళ్ళు బ్రతుకుదాం—
ఈజీవితం ఇలా ఉంటుందనుకున్నానా
ఈక్షణం రానప్పుడు—
నీవు వస్తావను కున్నానా
ఈ శార్వరి తన తమోయవనిక వాల్చి
రాగోదయ మయూఖాల్ని
వానిస్తుందను కున్నానా
నీడలు పారాడే నా కన్నుల్లో
ఈ నిశ్శబ్దపు పడియల్లో
పీయూషరేఖలు పడతాయనుకున్నానా
నీరాక సవ్వడికూడాలేని ఈ రాత్రి
ఈ చక్కటి చిక్కటి రాత్రి........

మళ్ళీ వచ్చింది కోకిల

మళ్ళీ వచ్చింది కోకిల
తోటల్లో తిరిగే షోకిల,
తెచ్చింది పాథేయంగా ఒక మాట
ఈ బాటసారికి తన తియ్యటి పాట—
ఎంత అందంగా పూచాయి అడవిచెట్లు
గిరుల కురుల్లో, గోమేధికాలు కురిసినట్లు,
తెచ్చి పెంచుకోడానికి ఇల్లులేదు
ఎదలోనే వేసి పూలు పూయించుకుంటా—
ఆ పూలమీద ఎగిరేవి సీతాకోక చిలుకలా
గాలికెగిరే రంగుకాగితాల ముక్కలా,
ఒక వేళ, కాలపు దుమారాని కెగిరిపోయే
తిరిగి రాని యెలబ్రాయపు కలలేమో—
కావలసింది వెదకడానికే బ్రతుకంతా వెచ్చించావు
వెదికింది దొరికేసరికి బ్రతుకు సగం అయిపోయింది.
విధి ముళ్ళదండ మెడలో వేసినా
ఎదనిండా మధువు నింపుకుని
ఎదురొస్తావు చిరునవ్వుతో
చికిలి పిట్టల ఆటలు చిగురుకొమ్మల్లో చూస్తావు
పువ్వులతో చిరునవ్వులు కలుపుతావు.

వెన్నెల పూసుకుంటావు. వేడుక చేసుకుంటావు
పుప్పొడిలో పొర్లాడి వచ్చిన తుమ్మెదలా ఉంటా వెప్పుడూ—
రాళ్ళని రొట్టెలుగా మార్చాలంటావు.
కన్నీళ్ళని కలువల కొలను చెయ్యాలంటావు
నిట్టూర్పుల్ని కుసుమ కింజల్క మైత్రీకషాయ
కిశోర మారుత వీచికలుగా మలచా లంటావు —
ఇలా కలలెన్నో చిగురుకొమ్మల్లో
చిలకల్లా ఎగురుతుంటే
నడుస్తుంటావు; వడి దారిలోనే
ఆకాశపు గుండె జేవురించి
ఎప్పుడు సూర్యుడు గాయంలో కండలా
కొండల కంటుకుంటాడో
అప్పుడు చీకటితెర వాలుతుంది.
ఈ లోకం కల విలువ, నీవు మోపే శిలువ।
కానీ దేవుడెదురై ఈ ఋతువులో
ఏం కావాలంటే...
పిడికెడు వసంతా లందరికీ భిక్ష పెట్టమంటావు
నీకుమాత్రం ప్రేమించే పెదవులు చాలు నంటావు—

గోపురాలు

మనిషి కన్నుల సంధ్యల్లో ఉషస్సుల్లో
ప్రసరించే
శబలిమహో స్వప్నకోమల తూలికలారా!
చూడండి, ఎలా తిమిరహస్తాలతో
కళ్ళు నులుముకుంటున్నాడో మనిషి:
పాపం! ఈ నిరంతర కిరణాన్వేషణలో
అలసి సొలసి జాబిల్లితో కలిసి
నిద్రపోతాడు
ప్రత్యూషాల పొత్తిళ్ళలో మేలుకుంటాడు——
నా కలల్లో శతాబ్దాల కలశాలను
ఆశల గోపురాలను చూపులతో స్పృశించాను
అప్పుడు విశ్వకాలాంతరాళాల్లో ఎక్కడివో
ఎప్పటివో టొంగురుపోయిన ప్రతిధ్వనులు
ఉదయించి నా కలల అడుగుల మీద వాలుతాయి
ఏమిటి ఈ కాలం ఇంతనిష్ఫలం అవుతూ ఉంది
నిశ్శబ్దం నా గీతికల నిట్టూర్పుల్లో ఇలా
ఎందుకు నిద్రిస్తోంది?
ఉదాసీనంగా ఈ చేతులతో ఒక యుగానికి
ఉద్వాసన చెప్పవలసి వస్తోంది

ఈ బురుజుల్ని ఈ గోపురాల్ని
తిరస్కారంగా చూడవద్దు
అవి శతాబ్దాల స్ఫటికాలనించి మలచిన
ఆశల ఇటికలతో నిర్మించుకున్న
అభ్రంకష సువర్ణ శిఖరాలు —
ఆ గోపురాల గులాబీ చెక్కుల మీద
మానవతా చుంబన చిహ్నాలు నేడుకూడా
జ్వలిస్తున్నాయి
ఓ స్వప్న తూలికలారా!
మీకోసం చూచే
మా కన్నుల రంగుల చేపల మీదికి
ఎందుకిలా కన్నీటి వలలు విసురుతారు
మనిషి కళ్ళు తడిశాయి
దేవుడి కళ్ళు తడిశాయి
వచ్చేతరాల కళ్ళు కూడా ఎందుకు తడుపుతారు
మా యినప నరాల తీగెలు త్రెంపకండి
అందులో నిదురించే గొంతు జాగృతమైతే
మండే సూర్యుడు రెండు ముక్కలుగా విరిగి
మనిషి కళ్ళుగా మారుతాడు
ఆకాశం కూలిపోతుంది
సముద్రాలు పారిపోతాయి
ఎందుకు జాగుచేస్తారు
రండి మా గుమ్మానికి తోరణాలు కండి
మానవ జీవితాన్నొక మహోత్సవం చేయండి.

వెన్నెల వ్యథ

మబ్బుల వలువలు విడిచి
రాత్రి నగ్నంగా వెన్నెట్లో స్నానం చేస్తూ ఉంది;
పూల నెత్తావులతో గాలి గుసగుసలాడుతూ ఉంది;
నీవు వస్తావన్న నిరీక్షామధువు చప్పరిస్తూ
ఎద మత్తులో ఒత్తిగిల్లింది;
కల లెగిరిపోతాయేమో అని
కన్నులు ముకుళించాయి, రేకుల్లో
తేనె దాచుకున్న పుండరీకాల్లా—
మల్లెపొదకు తగులుకున్న దేశద్రిమ్మరి చంద్రిక
నీ నెమ్మేని వలువ అని నా చేయి పట్టుకోబోయింది.
దూరాన కొండలమీద కురిసిన వెన్నెల జాడల్లో
నీ అడుగులకై పరుగిడినై, నా అలసిన చూపులు;
కానీ, ఊడలు విరిసిన మర్రినీడల
దట్టపు చీకట్లలో చిక్కుకున్నాయవి.
కలలతోటి వెన్నెలలంతా వ్యయమైపోతే
నీ వొచ్చేసరికి మిగిలిం దేమిటి?
భ్రమ తొలగిన బ్రతుకు
నీరు వదలిన తామరకొలను
ఇంద్రధనుస్సును తలపాగగా చుట్టుకున్నవాడు

చల్లని వెన్నెలచొక్కా సమకూర్చుకో లేకపోయాడు।
మబ్బులు మఖమల్ జోళ్లుగా మలుచుకోబోయి
కంటక పాషాణపథాల్లో
ఒంటరి బాటసారిగా మిగిలాడు ;
కల లెగిరిపోయిన నేత్రాలు
పక్షులు లేని గూళ్లలా బావురుమన్నాయి ;
గగనంలో వర్తించే తారల సమూహాల మీద
ఉషస్సు అరుణ కిరణాల వల విసిరివేసింది.

ఉషస్

ఎన్నాళ్ళకు మా అతిథివిగా వచ్చావు
శిథిల కుటీరాని కింత వెలుతురు తెచ్చావు
గగనానికి నీలిమ పూశావు
గాలికి పుప్పొడి రాశావు
జగతి మీద శాద్వలాలు పరచావు
బాటల్లో తోటల్లో పువ్వులు చల్లావు
గ్రుక్కెడు నిశ్శబ్దం త్రాగి, చిరిగిన
చీకట్లు కప్పుకొని పడున్న నాకు
కమ్మని ఆశామధురిమ కానుకగా తెచ్చావు—
తలపుల సీతాకోక చిలుకలకు పూలపీటల మీద
ప్రభాత కిరణాలతో అభ్యంగనం చేయించావు—
పూల కొమ్మల్లో గుసగుసలాడే కోర్కెలతో
కలసి జిలిబిలి గీతిక లల్లావు—
కారుమబ్బులు కప్పిన గగనపు గుమ్మానికి
ఇంద్ర ధనుస్సులతో రంగుల తోరణాలు కట్టావు.
ఆశ నిరాశల నూలుపోగులతో అల్లిన జీవితాన్ని
మధురక్షణాల జరీపూల బుటాలతో
అలంకరించావు—
సంజకెంజాయల్లో మెరసిన సన్న చీకట్ల

జీరలు చూపి
పెతలలో ఉన్న చిరుచేదు రుచి చవి చూపించావు...
కన్నీటి తెరల మాటున కదలే పేదచూపులు
కవితల కొలవాలమని చెప్పావు-
అంగూరు చితకందే ఆసవం రాదని
చెఱుకు నలగందే శీధువు వెలువడదనీ
చితికిన బ్రతుకు లోతు ఆవిష్కరించావు
వ్యధను కళ్ళకద్దుకున్న మనిషి
బ్రతుకు తనకు బానిసైనవాడని తెలిపావు.
ఆత్మ అనే మంచుముక్కను, అందులో కరిగించి
ప్రేమ పూర్ణ పాత్రిక అందివ్వమన్నావు.

నిశ తెచ్చిన కానుక

చిరునవ్వులు చిందే తారకలతో
నింపుకున్నావు నీ శూన్యాన్ని
బరువైన కన్నీటి బిందువులతో
నింపేవు నా శూన్యాన్ని ;
అరవిరిసిన నెత్తావులతో
ఖుగుల్కొల్పేవు నీ గాలిని
ప్రిదిలిన ఎద వదలిన వేడి నిట్టూర్పులతో
రగుల్కొల్పేవు నా జోలిని,
కోమల మలయ సమీరంతో
రెక్కలు సంతరించుకున్నావు నీ వేళకు
నిత్యజీవన శిలలలో నిగళాలు
వేశావు నా కాళ్ళకు ;
కొందరికే తెలుసు జీవిత శక్రచాపం
వెనకున్న నగ్నత
కాని తప్ప దెవరికీ ఆ రంగుల
వలలో నిమగ్నత ;
ఏది ఎందుకు తారసిల్లుతుందో
ఎవరూ చెప్పలేనిది బ్రతుకు;
కారణాలను కళ్ళకందని విదూర

తీరాల సీమల్లో వెతుకు:
విశ్రబ్ధ నిశా మధుశాల నించి
వీచే సురభిళ వాయువీచిక
తూరుపు తెరల్లో మేల్కొలిపింది
ఉషశ్శారిక కోరిక ;
మరుభూముల ఇసుకల్లో
నడిచే ఓ బాటసారీ:
దొరక దనుకోకు కలువలు
విచ్చిన చల్లని కాసారవారి

ఆ రోజు

(ఇందిరకు జన్మదిన కానుకగా)

ఇది ఆదే రోజు
ఎండమావుల్ని వరిస్తూ
నీలి దీపుల్ని స్పృశిస్తూ
ఆశల విస్ఫులింగాలని కన్నుల
గిన్నెల్లో నింపుకుని
వచ్చింది—
ఈ రోజు మళ్ళీమళ్ళీ అనేక
శరత్తులదాకా ఇలాగే వస్తూ ఉండాలి;
నా యెదలో పచ్చటి శాద్వలాలు, ఊపిరిపీల్చే
మరకతాల పొలంగా నిలవాలంటే
జీవకాంత తొలుకుతూ
దేవకాంతల్ని నాట్యానికి పిలవాలంటే
అనేక శరత్తులదాకా ఈ రోజు
ఇలాగే వస్తూ ఉండాలి
ఈ రోజే నా ప్రాచీ రేఖ మీద ఒకతార
ఉదయించడం చూచింది
ఈ రోజే నీతల్లి అధరాధర శాఖ మీద
ఒక దరహాసం వికసించడం చూచింది
ఈ రోజే నీ ముఖ బింబంమీద

తుఫాను వీచే జీవన సంద్రంలో
మమతల కెరటాల మీద తేలే ఒక
నావను చూచింది
ఒక్కరోజే కావచ్చు కానీ
ఆది చరిత్ర పెదవుల్ని చుంబించింది
రెండు కిరణాల్ని ముడివేసి అక్షర జగత్తు
మెడలో వేసింది.
చందమామై నా యింద్రియాల
గిన్నెలనిండా వెన్నెల నింపింది
నాకు తెలుసు ఈ రోజు ఉభయ ప్రపంచాల
కవితా పేజీల్లో
సువర్ణాక్షరాల మాల వేయించుకుంటుందని

మనసే ఒక మధుమాసం

వచ్చాయి పూల బంధువులు
తెచ్చాయి తేనె బిందువులు
పిలిచాయి విందు కిద్దరిని
పోదాము ప్రేమ నిర్ఝరిణి—
అటు చూడు కొండలంతా
ఇటు చూడు కోనలంతా
ఎటు చూడు, జగమ్మంతా
రంగేళీ పూలసంత—
[గుండె గాయాలు చిరునవ్వులతో కప్పుకో
పాత స్వప్నాల హారాన్ని దులిపి మెడలో ధరించుకో
కార్చే కన్నీళ్ళు కనురెప్పల్లోనే దాచుకో]
అవి బ్రతుకు కచరి ముత్యాలు
మన జీవిత సత్యాలు—
పోదాము ప్రేమ నిర్ఝరిణి
పిలిచాయి విందు కిద్దరిని ...
పరాగాల షిఫాను
పరిమళాల తుఫాను
నేను నేటి సుల్తాను
గతం మరచిపోతాను—

ఇది రంగుల నెల పరిమళాల నెల పువ్వుల నెల నవ్వుల నెల]
చూడు, జీవితం ఎక్కుపెట్టిన ధనుస్సులా ఉంది.
వడిగా కొండల ఒడిలో దూకే జలపాతాలు
మన ప్రేమకు సంకేతాలు]

చేరుదము పూల మేళా
ఊగుద మాళల డోల—
గులాబీల ఉదయాలు
కుంకుమ అస్తమయాలు
బుల్బులి జిలిబిలి పాటలు
జగమే మన రంగుల గూడు—
చుక్కల గుంపుల్లో ఉన్నా జాబిలి
గగనంలో ఒంటరి బాటసారి:
నీవు రాకుంటే]

కొమ్మల్లో తెమ్మెరలేదు
పక్షుల్లో పాటలు లేవు
తోటల్లో పువ్వులు లేవు
బాటల్లో వెలుగులు లేవు—
[నీ నవ మృదులాంగుళి అందిస్తే
నీ చూపుల పన్నీటి జల్లు చల్లితే
పూలు కలకల నవ్వుతాయి
పక్షులు పాడుతాయి
జీవిత పథాల్లో చైత్రం
వెల్లి విరుస్తుంది]

కాలువలో పూల పడవలం
కొమ్మల్లో జంట పక్షులం
తోటల్లో తేనెటీగలం
పందిట్లో పూల తీగెలం——
బ్రతుకే ఒక దరహాసం
మనసే ఒక మధుమాసం...
పోదాము ప్రేమ నిర్ఝరిణి
పిలిచాయి విందు కిద్దరిని——
ఒక క్షణం మధుర క్షణము
ఒక క్షణం చేదు క్షణము
బ్రతుకొక అతుకుల బొంత
శేషేంద్రరు నీవే అంతా——

పోదాము...

గాలులు

ఈ ఉషస్సు ఎన్నితీరాలు ఎన్ని తుఫానులు
ఎన్ని ఉదయాస్తమయాలు దాటివచ్చిందో
నలుదిక్కులా ఊపిరి విసిరే ఈ నూతన
నవ పవనాలతో కలిసి.....
మన మెరుగని చూపులు మనంచూడని నడకలు
మనం నడవని బాటలు సంతరించుకుని
ఒక కొత్త గొంతెత్తి కేక పెట్టోంది
అది ఒక కొత్తకల అది ఒక కొత్తఅల!
నవయుగ ప్రాచీ రేఖమీద విరిసిన కల
విరుచుకు పడ్డ అల...
ఈ ఉషస్సు కురిసే రక్తిమలో
స్నానంచేసి మానవుడు శుచి ఐ
ఆకాశాన్ని తన్నే సముద్రతరంగంలా
మన తీరాల మీద విరుచుకుపడుతున్నాడు!
మానవతని విభజించే ఇనపతెరల్ని త్రెంచి
దళిత జీవుల మొరల్ని
ఒరల్లో ఖడ్గాలుగా ధరిస్తున్నాడు.
ఓహ్! మన మనోద్వారతోరణానికి
మానవతా సూర్యుడు జ్వలత్ జ్వాలా గుచ్ఛమై

వ్రేలాడు తున్నాడు—
భాషలు ఆరవేసిన వలువల్లా ఎగిరిపోతున్నాయి
దేశాల సరిహద్దులు ఝంఝామారుతాల ధాటికి
గజగజ వణికి పోతున్నాయి
మానవత నగ్నంగా ఉద్విగ్నంగా
నూతన వ్యక్తీకరణ కోసం చూస్తోంది
దిశాంచలాల్లోకి……

మ ని షి

ఇవాళ ఒక బాధా సూర్యుడు అస్తమిస్తే
రేపు మరొక తీక్షమైన బాధా సూర్యుడు
ఉదయిస్తున్నాడు;
నిదురించే కన్నుల లోకాల్లో నిప్పులు రగిలిస్తున్నాడు...
మరునాడు ఉషస్సు ఏ ఏ ముఖాలతో మరలివస్తుందో
నాకు తెలీదు
నిన్న నీటిబొట్లు కారుస్తున్న చెట్లు ఇవాళ
జ్వలించే పూలకత్తులు ఝళిపిస్తున్నాయి
నిన్న జీవం ఘనీభవించిన కొండవాగుల్లో
ఇవాళ అలలుకన్న కలల్లా చేవలకవాలు కివాలాడుతున్నాయి
నిన్న మంచుపొరలా మల్లె నిట్టూర్పులు
అల్లిన వలువల్లో వగచిన రాత్రి ఇవాళ
చంద్రకిరణాల మీద స్వారిచేస్తూ
ఆకలి పండించిన పంట చేలమీదుగా ఒక
అప్సరసలా వెడుతోంది
ఏ అదృశ్యహస్తం ప్రకృతిని ఇలా
చైత్రించిందో
గాయాల కొంగురునోయిన గొంతుల్లో
ఖడ్గాల్లాంటి గానాలు అలంకరిస్తోంది

విధుర మధుశాలగా మారిన ఈ విశ్వవీధుల్లో
ఓదార్పుని నామది
తిమిరకన్యలతో ఖేలలాడుతూ ఉంది
ఏకాంతతలో ఓలలాడుతూ ఉంది
జ్ఞాపకాల గవాక్షాల వించి చూస్తే
గాయాలుచేసుకున్న గడచిన రోజులు
రక్తాభిషేకం చేసుకున్న రాజులు
లోకంలో ఉన్న ప్రతిబాధా నా గుండెనే
ఎందుకు ఆశ్రయిస్తుందో!
నే విప్పుమ చేరిన మజిలీలో
సుఖానికీ దుఃఖానికీ భేదం లేదు
మృత్యువుతో రాజీ పడ్డవాడికి
ఇదంతా ఒక తమాషా...
జీవితపు అడుగుల్లో నడిచే కొలికీ
నా కాళ్ళ కాలపు ఉక్కుసంకెళ్ళని
ధిక్కరించలేక పోతున్నాయి
నా కళ్ళముందు జరిగే ఈ విధ్వంసంలో
మానవత, గతచరిత్ర పేజీల్లో కలిసిపోతోంది.
మనిషిని మనిషి ద్వేషించే ఈ రోజుల
రక్తనాళాల్లో రక్తంకాదు
విషం ప్రవహిస్తోంది
నేను మాత్రం ఇదంతామోస్తూ
ఇంకా ఉదయించని ఉషస్సుకోసం చూస్తూ
కాళ్ళీడ్చుకుంటూ
కఠిన శిలా శిఖరాలకు ప్రాకుతున్నాను.

తరాల తరంగాలు

ఒక తరాన్ని ప్రసవింపజేయడమంటే ఒక తమాషాకాదు,
ఒకవిందు కలల జగత్తునే మేల్కొల్పడం
ఎన్నో అసంఖ్యాక అవ్యక్త ఆత్మలు
ఎన్నో చిత్ర విచిత్రానుభూతుల ఒడిలో
స్పందనపొందిన తరుణాల స్వరాలు ఈ తరాలు
అవి సృష్టి అనంత వీచికలు
జీవన పర్వత శ్రేణులొరసి ప్రవహించే
కాల ఝరులు
పేరులేని ఏ చరమ గమ్యానికో పోయే కలల బిడారులు——
చంద్రకిరణం అడవి ఏకాంతతలో
తనువు ధనువుచేసి ఆవులించి
వృక్షాల వీపులకు రాచుకుంటూ సుఖాన్ని చుంబించేవేళ,
ప్రతీచి, నెరసుంజకెంజాయల మంజుల కింజల్క
వల్కలాల్లో కులికే వేళ
ఏ గుడిసెలోనో నిశ ఉషతో సెలవు పుచ్చుకునే వేళ
మానవ అవయవాలు నరికిన కొమ్మల్లా తెంచిన ఆకుల్లా
వెదజల్లిన మైదానాల్లో కాంతుల పొగ మోపిమోపి
ఇక మోయలేక
గాలి జాలిగా కూలిపోయే వేళ

ఈ వేళల ఊళల రూపాంతరాలు తరాలు—
నవతరానికి ఏ సంపద విడిచిపెట్టాము
యుద్ధము రక్తము కన్నీరుతప్ప,
గాయాలు బాధలు వేదనలు తప్ప,
కలలు కలలు కలలు తప్ప
పిరికితనం మోసం తప్ప—
వాళ్ళ మనస్సులు శరీరాలు ఆరోగ్యంగా పెరగనివ్వండి
వారే మన పిపాసిత పెదవులకు
ఉషాపీత సూర్యలోకాల్నించి
సముద్రాలు తెచ్చి అందిస్తారు.—

నిదుర లోయల్లో

నిదురిద్దామని
మది తలుపులు మూసి
చంద్రుడ్ని ఆర్పివేసి
తారలతెర జారవేసి
ఒలికిపోయిన కథలా పడుకున్నా
దూరాన సముద్రపురొద పంఖాగా —
సంధ్యారాగ రక్తిమను కబళించిన
పిలిజలాల ఒడ్డున
జ్ఞాపకాలు నాలికలు జాపి
గాయాల్ని నాక్కుంటూ పడుకున్నాయి
చూచావుగదా
ఓ విషాదంతో నిండిన పాత్రా ! నిన్ను
చీకటితో నిండిన శార్వరిలా ప్రేమిస్తాను
జీవన సమరంలో అలసివచ్చి
తారల వెలుతురు కలిపిన నీ తిమిరంలో
స్నానం చేస్తాను.
ఆనాడు నా ఏకాంత దర్పణ మందిరంలో
ఎన్ని వన్నెలు వెదజల్లేవు
ఎన్ని రూపాలు ప్రసరింపజేశావు

నిశ్శబ్దాన్ని కలతో గీతికలతో
మధురింపజేశావు
హింసించే ఏ కాకితనించి ఎన్ని
మధురక్షణాల దండల్లి నా గుండెల
కర్పించావు
నీ కుంచెతో విసిరికొట్టిన రంగులు
నీలి మబ్బుల్లో ఇంద్ర ధనుస్సులై ఊగిసలాడుతున్నై
ఇంతకూ-
అనేక వేల జ్యోతులు కళ్ళల్లో నాట్యంచేసే
నీవు—
నీవెవరు ?
నాకెందుకిచ్చా వింత చీకటి ।।

అందాల అతిథులు

(నీలగిరిలో 1969లో యూకలిప్టస్ అడవుల్లో కవి ఈ పద్యం వ్రాశాడు)

ఎందుకు వస్తున్నాయి ఈ అందమైన భావాలు
నిశ్శబ్ద బంధురమైన నా మందిరంలోకి—
ఈ అందాల అతిథులకు ఏ ఆతిథ్యం ఇవ్వగలను ;
వెన్నెల బాటలు విడిచి వచ్చిన
అప్సరసల గుంపుల్లా వస్తున్నాయి
ద్వారాల్లేని ద్వారబంధాల్లేని ఈ మందిరంలోకి—
ఆకాశపు నిర్మల నీలోదకాల తీరాల నుంచి
దిగివచ్చే లే యెండల పిండులా
వస్తున్నాయి
విరిగిపోయిన కుర్చీల్లాంటి అనుభవాలు పడున్న
నా జీర్ణమందిరంలోకి—
కొండల్లో కోనల్లో భ్రమ్మరే దేశద్రిమ్మరిగాలి
వేసవి అడవుల్లో రాలిన ఆకుల మీద
చర చరా నడచి వచ్చినట్లు
ఎందుకు వస్తున్నాయి, చెరిగిపోయిన చిత్రాల్లాంటి
స్వప్నాలు వ్రేలాడే ఈ శూన్య మందిరంలోకి—
పక్షుల్లా భ్రమరాల్లా పూల పెదవులు చుంబిస్తూ
తృణ ఖాళికల శిరస్సులు స్పృశిస్తూ
వస్తున్నాయి

గాలుల దాడికి కప్పెగిరిపోయిన ఈ శిథిల కుడ్యాల్లోకి-
ఏమివ్వగలను ఈ అతిథులకు
కనురెప్పల కొసల మసలే ఒంటరి బాష్పంలాంటి
ఒక గంభీర కంఠస్వర గీతిక తప్ప-
యెదలు భగ్నమైన ఎండలు
కాంతి కోల్పోయిన గాలులు
విషాదం తొణికిసలాడే వానలు
విడిచే ఈ ఎడారి సత్రంలోకి
ఎందుకు వస్తారు మీరు !
నిర్జన ప్రదేశ వాసిని, లోకాంతరాలనుంచి
వచ్చిన ప్రవాసిని,
నన్నే ఎందుకు వరిస్తారు-
పోండి
నీలాకాశంలో తెలి మబ్బులై పోండి
సాగరాల్లో నావల తెరచాపలై పోండి
దూర తీరాలకు తరలిపోయే పవనాలయిపోండి
రేపటి గులాబీల తోటల్లో
ఉషస్సులై పోండి
పోండి . . . .

శేషేంద్రశర్మ రచనలు

1. సొహ్రాబు : కవిత షానామా అనే పర్షియన్ ఇతిహాసంలోని సుప్రసిద్ధగాధకు మాథ్యూ ఆర్నాల్డ్ చేసిన ఇంగ్లీషు తర్జుమా అనుసరించి తెలుగులో స్వతంత్రానువాదము — (ప్రచురణ 1951) వేంకట పార్వతీశ్వరకవుల ఉపోద్ఘాతం —

2. ఋతుఘోష : కవిత. ప్రచురణ 1963, 1969. రాజకుమారి ఇందిరాదేవి ధనరాజ్‌గిర్ చేత ఇంగ్లీషులోకి అనువాదం చేయబడింది. కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారి తొలిపలుకు—

3. నరుడు, నక్షత్రాలు. వైజ్ఞానిక, సాహిత్య, వ్యాసాల సంకలనం ప్రచురణ 1963

4. రామాయణరహస్యములు : వాల్మీకి రామాయణంలోని కొన్ని అద్భుత అపూర్వ విశేషాలు ఆవిష్కరించిన గ్రంథం ప్రచురణ 1964. శ్రీ గుండేరావ్ హర్కారేగారి సంస్కృత పీఠిక

5. స్వర్ణహంస : శ్రీహర్ష విరచిత నైషధీయ చరితకు ఒక అపూర్వ వ్యాఖ్యానము. ప్రచురణ 1967. పీఠిక — శ్రీ సన్నిధానం సూర్యనారాయణ శాస్త్రి.

6. సాహిత్య కౌముది. తెలుగు ప్రబంధకవులు, వారి కావ్యాలు గురించి అనిదంపూర్వమైన విశేషాలు, సిద్ధాంతాలు ప్రదర్శించే విమర్శ గ్రంథము ప్రచురణ 1968.

7. తీరాలు : సాహిత్య వైజ్ఞానిక వ్యాసాల సంపుటి ప్రచురణ 1969.

8. పక్షులు : కవితా సంకలనం. ప్రచురణ 1969.

9. విహ్వాల : కథలు ; ప్రథమ ముద్రణ 1968 రెండవ ముద్రణ 1972.

10 మబ్బుల్లో దర్బారు నాటిక, ప్రథమ ముద్రణ 1968 రెండవ ముద్రణ 1972

11 చంపూ వినోదిని: హాస్య, వ్యంగ్య, విలాస విశిష్ట పద్య గద్య సమ్మిశ్రిత రచన ప్రథమ ముద్రణ 1968.

12 శేష జ్యోత్స్న. కవితా సంకలనం, ఇంగ్లీషులోకి రాజకుమారి ఇందిరాదేవి ధనరాజ్‌గిర్ అనువాదం చేసింది ఉర్దూలోకి డా॥ గియాజ్ సిద్దికి అనువదించాడు ఉర్దూ అనువాదం, హిందీ లిపిలోకి కూడా మార్చబడింది ఈ గ్రంథం అందుచేత ఇంగ్లీషు, హిందీ, ఉర్దూ అనువాద సహితం అన్నమాట ప్రచురణ 1972

13 విశ్వవివేచన· 'శేసు' అనే చైతన్య పరిణామ చరిత్ర, నక్షత్రాలూ నక్షత్రకుటుంబాలతో నిండిన ఈ విశ్వాన్ని గురించి రచయిత వైజ్ఞానిక ఊహలు ప్రచురణ 1968

అచ్చులో ఉన్న గ్రంథాలు :

1 మంటో సూర్యుడు కవితా సంపుటి

✓*2 మేఘదూతము:* కాళిదాసు కవితకు ఇందిరా ధనరాజ్‌గిర్‌తో కలిసిచేసిన ఆంగ్లానువాదము. వాల్మీకి రామాయణంలోని కొన్ని భాగాల రూపాంతరీకరణల సమ్మేళనమే ఈ కావ్యము అని ఒక అద్భుత పరిశోధనావ్యాసంతో కలిపి ప్రకటింపబడుతోంది ఈ పరిశోధనా వ్యాసము 1970లో జర్మనీలోని ఇండోలాజికల్ యూనివర్సిటీ (గొటింగన్)లో ఈ రచయిత చేత చదువబడింది.

3. పతితలు–తెరటాలు: (తెలుగులో ఫ్రెంచికవిత) సుప్రసిద్ధ ఫ్రెంచికవి చార్లెస్ బోదిలేర్ కవితకు అనువాదము.

4. తెలుగులో హాఫిజ్· హాఫిజ్ షిరాజీ పార్సీ కవితకు అనువాదం.